జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 4 సంచిక 339 | హైదరాబాద్, సెప్టెంబరు 29 బుధవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00




## పంజాబ్ కాంగ్రెస్లో అనూహ్య పరిణామాలు

పంజాబ్, సెప్టెంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ పదవికి నవజోత్ సింగ్ సిద్ధూ రాజీనామా చేశారు. అయితే పీసీసీ చీఫ్ పదవి వదులుకున్నప్పటికీ.. కాంగ్రెస్ పార్టీకి తన సేవలను కొనసాగిస్తానని చెప్పారు. ఒక వ్యక్తి ఏదైనా విషయంలో రాజీపడితే అతడి వ్యక్తిత్వం కోల్పోయినట్లు భావిస్తామని.. పంజాబ్ భవిష్యత్తు, సంక్షేమం విషయంలో తాను ఎప్పటికీ రాజీపడనని సిద్ధూ స్పష్టం చేశారు. అందుకే పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. ఈ విషయాలను కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి పంపిన లేఖలో ఆయన పేర్కొన్నారు.

## పిన్నాపురం ప్రాజెక్టు ఆపండి.. KRMBకి తెలంగాణ లేఖ

హైదరాబాద్,సెప్టెంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణా నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న పిన్నాపురం జల విద్యుత్ ప్రాజెక్టును అడ్డుకోవాలని కోరతూ కృష్ణా నది యాజమాన్య బోర్డుకు తెలంగాణ




ప్రభుత్వం మంగళవారం లేఖ రాసింది. కృష్ణా బోర్డు చైర్మన్ ఎంపీ సింగ్‌కు తెలంగాణ ప్రభుత్వం తరపున ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ (ఈఎన్సీ) మురళీధర్ లేఖ పంపారు. బోర్డు అపెక్స్ కౌన్సిల్ అనుమతి లేకుండా కొత్త ప్రాజెక్టులేవీ చేపట్టరాదని ఆయన పేర్కొన్నారు. కొత్త, ప్రస్తుత ప్రాజెక్టుల విస్తరణ ఆపాలని కోరారు. తాము అభ్యంతరం వ్యక్తం చేస్తున్న కొత్త ప్రాజెక్టులతోపాటు.. ప్రస్తుతం నిర్మిస్తున్న ప్రాజెక్టులకు అనుమతుల్లేవని స్పష్టం చేశారు. తాము రాస్తున్న లేఖలోని అంశాలను కేంద్ర జలశక్తి శాఖ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈఎన్సీ మురళీధర్ కోరారు.

### మూసీ పరీవాహక ప్రాంతాల్లో మొదటి ప్రమాద హెచ్చరిక..

## ఆ ప్రాంతాలకు హై అలర్ట్..



హైదరాబాద్,సెప్టెంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: మూసీ పరీవాహక ప్రాంతాల్లో మొదటి ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. మూసీ వరద ఉధృతి దృష్ట్యా మూసారాం బాగ్ బ్రిడ్జిపై రాకపోకలు బంద్ చేశారు. హిమాయత్ సాగర్ 4 గేట్లు ఎత్తడంతో మూసీలో వరద ఉధృతి పెరిగింది. కిషన్ బాగ్, చాదర్‌ఘాట్, శంకర్ నగర్, మూసారాంబాగ్, ఓల్డ్ మలక్ పేట్ ప్రాంతాల్లో హై అలెర్ట్ ప్రకటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరిక జారీ చేశారు. మరో రెండు గేట్లు ఎత్తితే మూసీకి భారీగా వరద పెరగనుంది.

**మూసారాంబాగ్, చాదర్‌ఘాట్ వంతెనలపై రాకపోకలు బంద్**

గులాబ్ తుపాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు హైదరాబాద్ లోని హిమాయత్ సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాలకు వరద నీరు భారీగా వచ్చిచేరుతోంది. దీంతో రెండు జలాశయాల గేట్లను ఎత్తివేయడంతో మూసీకి వరద పోటెత్తుతోంది. చాదర్‌ఘాట్ దగ్గర వంతెనను ఆనుకుని మూసీ ప్రవహిస్తోంది. దీంతో %+ఎవీజ%, పోలీసు అధికారులు అలర్టై ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. మూసారాంబాగ్ వంతెనతో పాటు (మిగతా 2లో..)

## భూపాలపల్లి సభ తర్వాత అభ్యర్థిని ప్రకటిస్తాం



హుజురాబాద్, సెప్టెంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి:హుజురాబాద్ ఉప ఎన్నిక షెడ్యూల్ మంగళవారం విడుదలైంది. అయితే ఇప్పటికే ఎన్నికల బరిలో దింపే అభ్యర్థులపై అధికార TRSతో పాటు BJP స్పష్టతతో ఉంది. TRS అభ్యర్థిగా గెల్లు శ్రీనివాస్,BJP అభ్యర్థిగా ఈటల రాజేందర్ బరిలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇప్పటివరకు ఎటూ తేల్చలేదు. దీనిపై పీసీసీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ దామోదర రాజనర్సింహ స్పందించారు.హుజురాబాద్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలంటూ ఇప్పటివరకు 19 మంది దరఖాస్తు చేసుకున్నారని రాజనర్సింహ తెలిపారు. దీనిపై సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో కలిసి పీసీసీకి నివేదిక అందించినట్టు తెలిపారు. అంతేకాదు.. సామాజిక వర్గాల వారీగా నలుగురి పేర్లను తుది జాబితాలో చేర్చామని, ఈ నెల 30న నిర్వహించనున్న భూపాలపల్లి సభ తర్వాత హుజురాబాద్ అభ్యర్థిని ప్రకటిస్తామన్నారు.




## మోగిన హుజురాబాద్,బద్వేలు ఉప ఎన్నికల నగారా

హైదరాబాద్, సెప్టెంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: ఒకవైపు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగానే కేంద్ర ఎన్నికల సంఘం హుజురాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది.షెడ్యూల్ వివరాలిలా ఉన్నాయి. అక్టోబర్ 1న నోటిఫికేషన్ విడుదల.నామినేషన్ దాఖలుకు చివరి తేదీ అక్టోబర్ 8.అక్టోబర్ 11న నామినేషన్ల పరిశీలన.నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ అక్టోబర్ 13.అక్టోబర్ 30వ తేదీన ఎన్నికల పోలింగ్.నవంబర్ 2వ తేదీ ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన.

## పోసానిపై దాడికి యత్నించిన పవన్ అభిమానులు



హైదరాబాద్,సెప్టెంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: సినీ నటుడు పోసాని కృష్ణమురళిపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో కంప్లైట్ చేశారు జనసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్. పవన్ కుటుంబ సభ్యులపై పోసాని అనుచిత వ్యాఖ్యలు చేశారని .. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదులో తెలిపారు. అంతకుముందు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ దగ్గర ఉద్రిక్తత నెలకొంది. పవన్ కల్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేశారని పోసానిపై దాడికి యత్నించారు పవన్ అభిమనులు. ఖబడ్దార్ పోసాని అంటూ నినాదాలు చేశారు. పరిస్థితి ఉద్రిక్తితంగా మారడంతో పవన్ కళ్యాణ్ అభిమానులను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.

## రోడ్డుకు అడ్డంగా విరిగిపడ్డ చెట్లు.. నిండు గర్భిణీ ప్రసవ వేదన



ఆసిఫాబాద్ జిల్లా:,సెప్టెంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి:అడవిలో నిండు గర్భిణీని నడిపించిన సంఘటన మంగళవారం ఆసిఫాబాద్ జిల్లాలో జరిగింది. దహెగాం మండలంలోని మొట్లగూడ గ్రామానికి చెందిన చెన్నూరి శ్యామలకు పురిటి నొప్పులు రావడంతో.. ఆటోలో హాస్పిటల్ కు తీసుకొని బయలుదేరారు. అయితే దారిలో సోమవారం కురిసిన గాలి వానకు రోడ్డుపై చెట్లు విరిగి పడ్డాయి. దీంతో ఆటోను రోడ్డుకు అవతలనే నిలిపివేశారు. అంబులెన్సు కు ఫోన్ చేద్దామంటే చెట్లు విరిగి కరెంట్ పోల్స్ విరగిపడ్డాయి. కరెంట్ కట్ ప్రాబ్లమ్ వల్ల ఊర్లోని ఫోన్లు అన్నీ డెడ్ అయ్యాయి. దీంతో నిండు గర్భిణీ ని నడిపిస్తూ అడవి దాటించిన కుటుంబ సభ్యులు కష్టంమీద ఖర్జి గ్రామానికి చేరుకుని అంబులెన్సు కు ఫోన్ చేశారు. అంబులెన్సులో దహెగాం పీహెచ్ సీ కి తీసుకెళ్లగా సుఖ ప్రసవం జరిగిందని తెలిపిన డాక్టర్లు..కాస్త ఆలస్యమైతే ప్రమాదం ఉండేదన్నారు. వర్షాలతో రోడ్డుకు అడ్డంగా పడ్డ కరెంటు పోల్స్, చెట్లను వెంటనే తొలగించాలని స్థానికులు అధికారులపై సీరియస్ అయ్యారు.

## చైనా మరో దుస్సాహసం..

ఉత్తరాఖండ్, సెప్టెంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి:భారత్, చైనా మధ్య తూర్పు లడఖ్ లో మొదలైన సరిహద్దు ఘర్షణ ఇంకా సమసి పోలేదు. అప్పుడే మరోసారి చైనా దుస్సాహసానికి దిగినట్లు అర్థమవుతోంది. పైకి భారత్ తో సంబంధాలు కోరుకుంటున్నట్లు నటిస్తూ, చర్చలు కూడా జరుపుతున్న డ్రాగన్ దేశం .. మరోవైపు రహస్యంగా మన దేశంలోకి తమ సైన్యాన్ని పంపినట్లు ఆలస్యంగా వెలుగుచూసిన నివేదికలు చెప్తున్నాయి.ఉత్తరాఖండ్ లోని బర్హోతీలో ఉన్న భారత్-చైనా సరిహద్దుల ద్వారా దాదాపు 100 దళాల చైనా



లిబరేషన్ ఆర్మీ బలగాలు గత నెల 30న చొరబడినట్లు తాజాగా వెలుగుచూసిన నివేదికలు చెప్తున్నాయి. గుర్రాలపై వచ్చిన చైనా బలగాలు.. మూడు గంటల పాటు బర్హోతీలో చక్కర్లు కొట్టినట్లు తెలుస్తోంది. బర్హోతీలో ఉన్న కాలి నడక వంతెనను చైనా బలగాలు కూల్చేశాయని, కానీ భారత బలగాలతో ముఖాముఖీ మాత్రం ఎదురుపడలేదని సమాచారం. విషయం తెలిసి ఇండో టిబెటన్ బోర్డర్ ఫోర్స్ ఐటీబీపీతో పాటు మన సైనికులు అక్కడికి చేరుకునే సమయానికి చైనా బలగాలు వెనుదిరిగినట్లు తెలుస్తోంది.ఉత్తరాఖండ్ లోకి చైనా సైనికుల చొరబాటుపై తమకు ఎలాంటి సమాచారం లేదని అక్కడి ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ చెప్తున్నారు. ఇప్పటికే తూర్పు లధక్ లో పరిస్థితులు పూర్తిగా భారత్ నియంత్రణలోకి రాలేదు. (మిగతా 2లో..)




# నిర్దేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి

మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 28, ప్రజాపాలన :బ్యాంకర్లకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ట్రైనీ కలెక్టర్ ప్రతిభా సింగ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలిరాజుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జన్నారంలో ఎస్.ఎఫ్.ఎ.సి. క్రింద మంజూరైన ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ను నాబార్డు ఆధ్వర్యంలో త్వరగా అమలులోకి తీసుకురావాలని, ప్రభుత్వం రైతులు, వ్యాపారస్తులు, ఎస్.సి., ఎస్.టి. కార్పొరేషన్లతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పథకాల కోసం అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తులను త్వరగా పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో 4 ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్లో పంట రుణాల లక్ష్యం 1 వేయి 28 కోట్ల రూపాయలు కాగా 60 శాతంతో 620 కోట్ల రూపాయలు రైతులకు అందించడం జరిగిందని, వ్యవసాయ దీర్ఘకాలిక రుణాల లక్ష్యం 805 కోట్ల రూపాయలకు గాను 63 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అందించే రుణ సదుపాయం వార్షిక లక్ష్యం 541 కోట్ల రూపాయాలు కాగా ఇప్పటి వరకు 22 శాతంతో 121 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రాధాన్యత రంగాల అభివృద్ధికి అందించే రుణ వార్షి లక్ష్యం 3 వేల 409 కోట్ల రూపాయలకు గాను జూన్ మాసం వరకు 13 శాతం వరకు 461 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, ప్రాధాన్యేతర రంగాల రుణ వార్షిక లక్ష్యం 260 కోట్ల రూపాయలకు గాను 151 కోట్ల రూపాయల రుణాలు అందించడం జరిగిందని, జిల్లా వార్షిక ప్రణాళిక లక్ష్యం 3 వేల 669 కోట్ల రూపాయలు గా జూన్ మాసం వరకు 16 శాతంతో 612 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. 9 వేల 374 స్వయం సహాయక సంఘాలకు అందించే వార్షిక రుణ లక్ష్యం 350 కోట్ల రూపాయలు కాగా 3 వేల 400 సంఘాలకు 137 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ముద్ర రుణ సదుపాయం క్రింద 1 వేయి 86 మంది లబ్ధిదారులకు 17 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, స్టాండప్ ఇండియాలో 70 పరిశ్రమలకు 18 కోట్ల రూపాయలు రుణం అందించడం జరిగిందని, ప్రధానమంత్రి స్వనిధి పథకంలో భాగంగా 14 వేల 100 మంది వీధి వ్యాపారులకు 10 వేల రూపాయల చొప్పున రుణం అందించడం జరిగిందని తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 74 ప్రాజెక్టులకు గాను ప్రాజెక్టులకు మంజూరు చేయడం జరిగిందని, ఎస్.సి. కార్పొరేషన్ పథకంలో భాగంగా 2018-19 ఆర్థిక సంవత్సరానికి గాను 288 మంది లబ్దిదారులకు సంబంధించి గ్రౌండింగ్ చేయవలసి ఉందని, జిల్లాలో ఎన్.పి.ఎ. క్రింద 97 కోట్ల రూపాయలు వసూలు చేయవలసి ఉందని, సంబంధిత అధికారులు ఆ దిశగా దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి, ఆర్.బి.ఐ. ఎ.జి.ఎం. శరత్, డి.డి.ఎం. అబ్దుల్ రవూఫ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ ఎ.జి.ఎం. టి. వంశీకృష్ణ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సీనియర్ మేనేజర్ (అడ్వాన్సెస్) పి.హరిగోపాల్, ఆదిలాబాద్ సహకార బ్యాంక్ డి.జి.ఎం. టి.వెంకటస్వామి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చైనా మరో దుస్సాహసం

(మొదటి పేజీ తరువాయి)

ఆ లోపే ఉత్తరాఖండ్ లో చైనా సైనికుల చొరబాటు వార్తలు కలకలం రేపుతున్నాయి. కేంద్రం కానీ, సైన్యం కానీ ఈ వార్తల్ని నిర్ధారించడం లేదు. దేశ భద్రతకు సంబంధించిన సున్నిత అంశం కావడంతో ఈ వ్యవహారాన్ని అంతా రహస్యంగా ఉంచుతున్నట్లు తెలుస్తోంది. అయితే నిఘా వర్గాల సమాచారం మేరకు తూర్పు లడఖ్ లో సైతం చైనా బలగాలు తాజాగా గుడారాలు నిర్మిస్తున్నట్లు అర్థమవుతోంది.తూర్పు లడఖ్ లో భారత్, చైనా చెరో 50 వేల మంది వరకూ బలగాలతో పాటు యుద్ధ ట్యాంకులు, మిసైళ్లను కూడా అందుబాటులో ఉంచుకున్నాయి. ఎలాంటి పరిస్థితుల్ని అయినా ఎదుర్కొనేందుకు వీలుగా ఈ మోహరింపులు కొనసాగుతున్నాయి. తాజాగా మిలటరీ స్థాయిలో పలుమార్లు భారత్-చైనా చర్చలు జరిగినా ఈ మోహరింపులు మాత్రం ఎక్కడా వెనక్కితగ్గకపోవడం విశేషం. దీంతో తూర్పు లడఖ్ లో పరిస్థితులపైనా ఆందోళన వ్యక్తమవుతోంది. అదే సమయంలో ఉత్తరాఖండ్ చొరబాటు వార్తలు మరింత కలకలం రేపేలా ఉన్నాయి. గతేడాది మే నెలలో గల్వాన్ ఘర్షణల తర్వాత ఇరుదేశాల మధ్య జరిగిన చర్చల ఫలితంగా ప్యాంగ్ యాంగ్ సరస్సుతో పాటు గోగ్రా ప్రాంతాల్లో ఇరుదేశాల బలగాలు వెనక్కి మళ్లాయి. తిరిగి ఇప్పుడు మళ్లీ పాగా వేయడానికి ప్రయత్నాలు జరుగుతుండటం భారత్ కు ఇబ్బందికరంగా మారింది. వాస్తవానికి శీతాకాలం నేపథ్యంలో హిమాలయాల్లో పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని భారత్, చైనా , పాకిస్తాన్ బలగాల ఉపసంహరణలు ఉంటాయి. కానీ ప్రస్తుతం చైనా దూకుడు కొనసాగిస్తుండటంపై ఆందోళన వ్యక్తమవుతోంది.

# ఆ ప్రాంతాలకు హై అలర్ట్..

(మొదటి పేజీ తరువాయి)

చాదర్ఘాట్ చిన్న బ్రిడ్జిపైకి రాకపోకలను నిలిపివేశారు. మూసీ పరీవాహక ప్రాంతాలకు చిన్నారుల రావొద్దని హెచ్చరించారు. చాదర్ఘాట్, శంకర్నగర్ ప్రాంతాల్లో హై అలర్ట్ ప్రకటించారు. ఈ క్రమంలో కోఠి,చాదర్ ఘాట్ దారిలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. %+ఎవీజ% అధికారులు, పోలీసులు కలిసి సమన్వయ చర్యలు చేపట్టారు. హిమాయత్ సాగర్ జలాశయంలో రెండు అడుగుల మేర 8 గేట్లు ఎత్తిన జలమండలి అధికారులు 6వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. గండిపేట్ జలాశయం 6గేట్లు ఎత్తి 5 వేల క్యూసెక్కుల నీటిని మూసీ నదిలోకి వదిలారు. హిమాయత్ సాగర్, గండిపేట్ దిగువన ఉన్న ప్రాంతాల ప్రజలు అలర్ట్ గా ఉండాలని జలమండలి అధికారులు హెచ్చరించారు.





## క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత: ఎమ్మెల్యే కిషన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కు చెందిన ఎ.విజయ, యాచారం మండలం తమాల్లోని గూడెంకు చెందిన దొండ లక్ష్మారెడ్డిలకు వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిది నుండి రిలీఫ్ ఫండ్ మంజూరుఅయింది. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేతులమీదుగా ఒక్కొక్కరికి కి 60,000రూపాయల చెక్కులను అందజేశారు. అనంతరం అబ్దుల్లాపూర్మెట్ మండల్ ఆదిభట్ల మున్సిపల్ కొంగరకలాన్ కు చెందిన ఉడుతల అయ్యన్న కు 40 వేల రూపాయలు నర్సగళ్ల మల్లమ్మకు 40 వేల రూపాయల చెక్కులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల 8వ వార్డ్ కౌన్సిలర్ గోపగళ్ల మహేందర్, టీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు కాకి మహేందర్, నాయకులు ముక్కెర నారాయణ, యువజన విభాగం నాయకులు గోదాసు విద్యాసాగర్, నర్సగళ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల హిల్స్ కాలనీకీ సరిపడా మంచినీళ్లు




బాలాపూర్:సెప్టెంబర్28,ప్రజాపాలన : మంగళవారం తిరుమల హిల్స్ కాలనీలో మంచినీళ్ల విషయంపై వాటర్ డిపార్ట్మెంట్ ఏ ఈ మహేష్ తో స్థానిక కార్పొరేటర్లు కలిసి భాజపా నేతలు వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పెండ్యాల నరసింహ్మా వెల్లడిస్తూ...తిరుమల హిల్స్ కాలనీకి వాటర్ సరిపడా ఇవ్వాల్సిందిగా ఏ ఈ మహేష్ ని కోరడం జరిగిందినీ చెప్పారు. వెంటనే స్పందించి ఇలాంటి సమస్య మళ్లీ రాకుండా సరిపడా మంచినీళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కార్పొరేటర్ పెండ్యాల నరసింహ్మా, ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి. 27 డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి. 8 డివిజన్ కార్పొరేటర్ కీసర హరినాథ్ రెడ్డి. కార్పొరేటర్ భీమ్ రాజ్. వాటర్ డిపార్ట్మెంట్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్‌కి నివాళులు



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20 ప్రజా పాలన ప్రతినిది :ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అలంపల్లి జంగయ్య హాజరయ్యారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులో స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని దేశం కోసం చిరునవ్వుతో ఉరికంబంని ముద్దాడిన భగత్ సింగ్ గొప్ప మహనీయుడు అని అన్నాడు. భగత్ సింగ్ చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చాలని భగత్ సింగ్ జయంతి వర్ధంతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆకలి లేని అసమానతలు లేని సమాజాన్ని స్థాపన కోసం భగత్ సింగ్ ఎంతగానో కృషి చేశాడని కాబట్టి భగత్ సింగ్ కోరుకున్న ఆశయాలు నేటికీ నెరవేరలేదు కాబట్టి యువత ఆయన ని ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని యువతకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యాచారం మండల అధ్యక్షులు విప్లవ్ కుమార్, శివప్రసాద్ పరమేశ్ సురేష్ రాకేష్ మహేందర్ జగన్ రాఘవేందర్ పాల్గొన్నారు.

# సంక్షేమాన్నే నమ్ముకున్న అధికార పార్టీ

హైదరాబాద్. సెప్టెంబర్ 28, :హుజూరాబాద్‌లో టీఆర్ఎస్ ప్రచార వేగం పెరిందీ. దాంతో పాటే హామీల వర్షం కురిపిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటోంది. టీఆర్ఎస్ ప్రచార బృందానిక సారధ్యం వహిస్తున్న మంత్రి టి. హరీష్ రావు ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు ఏకరవు పెడుతున్నారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధనాలను ఎండగడుతున్నారు. అంతేకాదు సరికొత్త హామీలతో జనం దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు.హుజూరాబాద్ నియోజకవర్గంలో ఐదు వేల డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చింది టీఆర్ఎస్. సొంత స్థలం ఉంటే ఇల్లు కట్టుకోవటానికి ప్రభుత్వం డబ్బు ఇస్తుంది. ఐదేళ్ల క్రితం సీఎం కేసీఆర్ ఈ నియోజకవర్గానికి నాలుగు వేల ఇండ్లు మంజూరయ్యాయి. ఈటల రాజేందర్ మంత్రిగా ఉండి కూడా ఒక్కంటే ఒక్క ఇల్లు కూడా కట్టించలేకపోయారు. అదే సమయంలో మంత్రిగా పనిచేసిన ప్రస్తుత స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి తన నియోజకవర్గానికి కేటాయించిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేశారన్నారు మంత్రి హరీష్ రావు.హుజూరాబాద్‌కు ఐదు వేల ఇండ్లు మంజూరు చేయటమే కాదు వాటిని కట్టి చూపిస్తుంది. ఇల్లందకుంట మండలంలో సెల్ఫ్‌హెల్ప్ గ్రూపుల లోన్ ఇంట్రెస్ట్ సొమ్ము 3 కోట్ల 14 లక్షల రూపాయలు పంపిణీ చేశారు. టీఆర్ఎస్‌కు మద్దతివ్వాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంది. కానీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై భారం మోపుతోంది. అందుకే ఏ పార్టీని బలపరచాలో ప్రజలే నిర్ణయించుకోవాల్సి వుంది. గతంలో హామీ ఇచ్చిన విధంగా 25 వేల రూపాయల వరకు వ్యవసాయ రుణాలను తెలంగాణ ప్రభుత్వం మాఫీ చేసింది. అలాగే 50 వేల రూపాయల లోపు రుణాలను పది రోజులలో మాఫీ అవుతాయి. ఇక లక్ష లోపు రుణాలను ఫిబ్రవరి, మార్చి మధ్య మాఫీ ఖాయం. కరోనా మహమ్మారి కారణంగా తలెత్తిన ఆర్థిక సంక్షోభం మూలంగా రైతు రుణ మాఫీ ఆలస్యమైంది.రుణ మాఫీతో పాటు రైతు బంధు, రైతు బీమాతో ప్రభుత్వం రైతులను ఆదుకుంటోంది. అయితే కేంద్రం మాత్రం డీజిల్ ,పెట్రోల్ ధరలు పెంచుతూ వారి నుంచి డబ్బులు పిండుకుంటోంది. అన్నిటిని మించి నూతన వ్యవసాయ చట్టాల ద్వారా మార్కెట్ యార్డులను కేంద్రం రద్దు చేసే ఆలోచనలో ఉంది. 450 రూపాయలున్న వంట గ్యాస్ ధరని మోడీ సర్కార్ వెయ్యి రూపాయలు చేసింది. 250 రూపాయలుండే గ్యాస్ సబ్సిడీని 40 రూపాయలకు తగ్గించింది. కానీ బీజేపీ నేతలు వీటిని ప్రస్తావించకుండా హుజూరాబాద్ ఓటర్లకు గోడ గడియారాలు, కుట్టుమిషన్లు, గ్రైండర్లు పంచుతున్నారు. డీజిల్, పెట్రోల్ ధరలు, వంటగ్యాస్, వంట నూనెల ధరలు తగ్గిస్తామని ఎందుకు చెప్పట్లేదు అని ప్రశ్నించారు హరీష్ రావు.పేదలను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, ఆసరా పెన్షన్లు, రైతు బంధు, రైతు బీమ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది. కానీ 17 ఏళ్ల పాటు ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించి..ఏడేళ్లు మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్ ఇప్పుడు ఆ పథకాలను పల్లీలతో పోల్చారు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని సంక్షేమ పథకాలు లేవు. కానీ తెలంగాణ ప్రభుత్వం రెండు వేల పదహారు రూపాయల వృద్ధాప్య పెన్షన్ ఇస్తుండగా బీజేపీ పాలనలోని గుజరాత్ కేవలం 600 రూపాయలు ఇస్తోంది. రాబోవు రోజుల్లో 57 ఏళ్లు దాటిన వారికి కూడా పెన్షన్ పొందనున్నారు. నల్లా కనెక్షన్లు ఇచ్చి మహిళల నీటి కష్టాలు తీర్చింది తెలంగాణ ప్రభుత్వం. మిషన్ భగీరథ కింద రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికి తాగు నీరు అందిస్తోంది. అలాగే కలేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా జిల్లాలో యాసంగికి కూడా కావాల్సినంత సాగు నీరు ఇస్తోంది. వ్యవసాయానికి 24 గంటలు ఉచిత కరెంట్ ఇస్తోంది. మరోవైపు కేంద్రం రైతుల పంపు సెట్లకు మీటర్లు బిగించాలని చూస్తోంది. అందుకే హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో బీజేపీ ఓడించి గట్టిగా బుద్ధిచెప్పాల్సిన అవసరం ఉందంటున్నారు మంత్రి హరీష్ రావు. మరి ఆయన మాటలు హుజూరాబాద్ ఓటర్లను ఏమేరకు ఆకట్టుకుంటాయో ఎన్నికల తరువాత కానీ తెలియదు

## వర్షానికి ఇల్లు కోల్పోయిన బాధితులను ఆదుకుంటాం: ఎంపీపీ కృపేశ్



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28 ప్రజా ప్రతినిధి :మంగళ వారం రోజు ఇబ్రహీంపట్నం మండలం లోని పోచారం గ్రామంలో గులాబ్ తుఫాన్ వర్షం ప్రభావితం తో తీవ్రంగా దెబ్బతిన్న కూలిపోయిన ఇళ్లను పరిశీలించి బాధితులను దగ్గరకు వెళ్లి వాళ్ల స్థితిగతులను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి తగు న్యాయం చేస్తామని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు .ఎంపీపీ .పీ.కృపేష్ ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే. మంచిరెడ్డి కిషన్ రెడ్డి .దృష్టికి తీసుకుపోయి వారి సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి మండలంలోని అన్ని గ్రామాలలో తుఫాను వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకుంటామని పరిహారం అందే విధంగా కృషి చేస్తామని మరియుఇల్లు మంజూరు చేయిస్తానని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో గ్యార జంగయ్య మహేందర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రిపోర్టర్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్న పామెన భీమ్ భారత్



హైదరాబాదు 28 సెప్టెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: మాచెర్ల లక్ష్మన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పామెన భీమ్ భారత్. మొహినాబాద్ వార్త రిపోర్టర్ గా పనిచేస్తూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడుగా విలేకరులకు అనేక సేవలు అందించి అనుక్షణం వెన్నంటి ఉండే మాచర్ల లక్ష్మణ్ అకాల మరణం ప్రజలందరినీ కలత పరించింది. మాచర్ల లక్ష్మణ్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలనే సహృదయంతో ముందుకొచ్చారు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అయిన పామెన భీమ్ భారత్. తన వంతుగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం నాడు లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తొంట రాంచందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి భార్గవ రామ్, రామ కృష్ణ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఏ వన్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో ఏ వన్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ లడ్డూ వేలం పాట సోమవారం జరిగింది. వేలం పాట నిర్వహించగా 65000 రూపాయలకు పాటపాడి లడ్డును కైవసం చేసుకున్న బొద్రమోని నరేష్. అనంతరం ఫ్రెండ్స్ యూత్ తరపున వారి కుటుంబ సభ్యులకు లడ్డును అందించి సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర ఊరేగింపులో భాగంగా టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పి మహేందర్ మాట్లాడుతూ ఏ వన్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని నిమజ్జన శోభాయాత్ర సాయంత్రం సమయంలో అంగరంగ వైభవంగా కొనసాగిందని అన్నారు. యూత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం గణనాధుని ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. లడ్డూ వేలం తర్వాత శోభాయాత్ర లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు కళాకారుల నృత్యాలు, విన్యాసాలు, కోలాటాలతో ఆద్యంతం చూపరులను ఆకట్టుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇబ్రహీంపట్నం టీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు అల్వాల వెంకట్ రెడ్డి, మున్సిపల్ జనరల్ సెక్రెటరీ మడుపు వేణుగోపాలరావు, శివ రాజు గౌడ్ , గ్రామ పెద్దలకు మరియు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంట పొలాలను పరిశీలిస్తున్న భట్టి



మధిర సెప్టెంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలం చిలుకూరు గ్రామం గులాబ్ తుఫాన్ కారణంగా నీట మునిగి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలిస్తున్న తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ లీడర్ మరియు మధిర శాసనసభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క మరియు గ్రామ సర్పంచ్ నిడమనూరు సంధ్య జిల్లా అధికార ప్రతినిధి వేమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మండల ఎస్సీసెల్ అధ్యక్షులు లిదారా బాలరాజు గ్రామ రైతులు లినిడమనూరు వంశీ కోనాదని కుమార్లిమునుగోటి వెంకటేశ్వరరావుఅద్దంకి రవికుమార్ చెరకు మురళి రావిరాల సత్యనారాయణ, బండారి కొండలు బండారి మల్లికార్జున రావు, ఆవుల నరసయ్య నిడమనూరు నరసింహారావు తాళ్లూరి రాంబాబు అనంత మల్లయ్య , లగడపాటి వెంకయ్య , నిడమనూరు నరేంద్ర చాట్ల మార్కు కుక్క మల్ల సునీల్, చాపల మడుగు జీవరత్నం మండల కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు బొమ్మకంటి హరిబాబు రావు సూర్యదేవర కోటేశ్వర రావు పారుపల్లి విజయ్ కుమార్ పులి బండ్ల చిట్టిబాబు కోట డేవిడ్ చక్రి తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న ఇళ్లను కూల్చిన మున్సిపల్ కమిషనర్ సుచరిత



ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపల్ పరిధి మంగల్ పల్లి గ్రామంలో శిధిలావస్థకు చేరుకున్న ఇళ్లను పరిశీలించిన ఆదిభట్ల



మున్సిపల్ కమిషనర్ సుచరిత . శిధిలావస్థలో ఉన్న ఇళ్లను పరిశీలించి నేలమట్టం చేయడం జరిగింది. ఇంట్లో నివసిస్తున్న కుటుంబ సభ్యులను కమ్యూనిటీ హాల్ కు తరలించి కుండపోత వర్షాలు కురుస్తున్న నందున గ్రామంలోని 4 ఇండ్లను పరిశీలించి పూర్తిగా శిధిలావస్థకు చేరుకున్న ఒక గృహాన్ని కూల్చివేయడం జరిగింది. ఆదిభట్ల నుండి కొంగరకలాన్ వెళ్లే దారిలో వరద తాకిడితో రోడ్డు అస్తవ్యస్తత కావడంతో వాహనాలు రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో రోడ్డు ను పరిశీలించి మట్టి పోయించి చదును చేయడం జరిగింది. అనంతరం కొన్ని వ్యాపార సముదాయాలకు అనుమతులు లేవని పరిశీలనకు వెళ్లడం జరిగింది. ఈ క్రమంలోనే రెడ్ మిక్స్ పరిశ్రమను పరిశీలించి వాటికి సరైన అనుమతులు లేవని నిర్ధారించి జరుగుతున్న పనులను నిలిపి వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ సుచరిత వెంట మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలపై అవగాన సదస్సు



బోనకల్లు సెప్టెంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: వినూతల గ్రామంలో రైతు వేదిక నందు రావినూతల క్లస్టర్ పరిధిలో పెద్ద బీరవల్లి రావినూతల గ్రామ రైతులకు వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ మరియు ఉద్యాన పంటపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల మాట్లాడుతూ యాసంగి వరి పంటకు బదులుగా పెసర, మినప, వేరుశెనగ , పొద్దుతిరుగుడు, నువ్వులు సాగు చేయవలసిందిగా తెలిపినారు. వరి సాగు బోర్లు మరియు బావుల కింద సాగు చేయకూడదని తెలిపినారు. ఉద్యాన పంట అయినా పామాయిల్ పంట ప్రస్తుత పరిస్థితులలో అధిక లాభాలు ఉన్నందున రైతులకు పామాయిల్ సాగు వైపు దృష్టి చూపాలని అదేవిధంగా అధిక లాభాలు పొందవచ్చునని తెలిపినారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా రైతు సమితి అధ్యక్షులు నల్లమల్ల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ మార్కెట్లో మంచి ధర ఉన్న పత్తి సాగు చేయవలసిందిగా తెలిపినారు. వరి పంట కొనుగోలు కేంద్రం లేనందున యాసంగి వరి పంటను రైతులు సాగు చేయవద్దని సాగు చేసినట్లయితే మార్కెటింగ్ సమయంలో రైతులు ఇబ్బంది పడవద్దని తెలిపినారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పత్తి పంట లో వచ్చే గులాబి రంగు పురుగు మరియు వరి పంట లో వచ్చు చీడపీడతలు గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంను బోనకల్ మండల రైతు బంధు సమితి సభ్యులు వేమూరి ప్రసాద్,అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మందడపు తిరుమల రావు, బొమ్మకంటి సైదులు, మండల రైతు బంధు సభ్యులు బంధం శ్రీను, రావినూతల గ్రామం రైతు బంధు సమితి సభ్యులు ఎస్ కే జానీ,రావినూతల గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, రావినూతల ఎంపీటీసీ కందిమళ్ల రాధ, ఉపసర్పంచ్ బోయినపల్లి కొండలు, మరియు బోనకల్ వ్యవసాయ శాఖ అధికారి శరత్ బాబు, రావినూతల ఏఈఓ తేజ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం

**ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శులు తాళ్ల నాగరాజు ఆన గంటి వెంకటేష్**



మధిరసెప్టెంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి:షహీద్ భగత్సింగ్ 114 వ జయంతి సందర్భంగా మధిర పట్టణంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ మధిర మండల పట్టణ కమిటీల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భగత్సింగ్ ఆశయాలను లక్ష్యాలను నిరంతరం యువతకు స్ఫూర్తిని అందించేందుకు కాంగ్రెస్ ఆఫీస్ ఎదురుగా షాహిద్ భగత్ సింగ్ విగ్రహ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి లు గా విచ్చేసిన ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శులు తాళ నాగరాజు ఆనగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి యువత నిరుద్యోగం ఉ పాధి కోసం ప్రభుత్వ సంస్థలు అమ్మకానికి వ్యతిరేకంగా ముంచుకొస్తున్న సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భగత్సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు పాలకుల నయవంచన తప్పుడు వాగ్దానాలను ప్రజల సొమ్మును కార్పొరేట్ శక్తులకు సామ్రాజ్యవాదులకు కట్టబెట్టేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ప్రజలందరికీ అర్థమయ్యేలా వివరించి ఉద్యమాలు నిర్మించాలని అందుకు భగత్సింగ్ యువతికి స్ఫూర్తిని ఇస్తారని అలాంటి యువత నిరంతరం నెలకొల్పేందుకు మధిర పట్టణ నడిబొడ్డులో భగత్ సింగ్ విగ్రహం అవసరాన్ని గుర్తించి యువత విద్యార్థులు ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విగ్రహ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జమ్మి అశోక్ వడ్రాణపు మధు, డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు షేక్ బషీరుద్దీన్ మద్దాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.. భగత్సింగ్ విగ్రహ ఏర్పాటు తర్వాత అఖిలపక్ష పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు.. %ాఖీ×% జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్, మధిర టౌన్ కార్యదర్శి %ూా%. పేరు స్వామి, %ఁఖీ×% జిల్లా నాయకులు రమేష్, నరేష్, అన్వర్ ఖాన్, నవీన్, నాగరాజు, సైదులు, అనిల్, %ాఖీ×% నాయకులు సురేష్, మస్తాన్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు...

## శారద ప్రైవేట్ ఐ టీ ఐ కాలేజీ శిథిల వ్యవస్థ ... పట్టించుకోని యాజమాన్యం




బాలాపూర్సెప్టెంబర్27,ప్రజాపాలన (ప్రతినిధి ఐ టి ఐ విద్యార్థులు ప్రాణభయంతో భయాందోళనతో కాలేజీ కి వెళ్తున్నామని చెప్పారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోనీ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాపూర్ మండల



కార్యాలయానికి అతి దగ్గరలో నున్న శివాజీ చౌరస్తా సమీపంలోని సాయి నగర్ లో శారద ఐ.టి.ఐ ప్రైవేట్ కాలేజీ లో వర్షపు నీటితో నిండి మోకాలి ఎత్తులో నీరు నిలిచిన యజమాన్యం ఇప్పటికీ రెండు ఏడాదిలలైన పట్టించుకునే వారే కరువయ్యారని విద్యార్థులు వాపోతున్నారు.బిల్డింగ్శిథిలావస్థలో ఉందిని ఈ కాలేజీ యాజమాన్యంని అడిగిన విద్యార్థులు.. కాలేజీ యజమాన్యం బిల్డింగ్ ఓనర్ మీద నెట్టేస్తున్నారని, విద్యార్థుల దగ్గర డబ్బులకు కక్కుర్తిపడిన కాలేజీ కరస్పాండెంట్, శారద ప్రైవేట్ ఐటిఐ యజమాన్యం చేస్తున్న అన్యాయాన్ని ఎంత వరకు సమంజసమని విద్యార్థులు అడుగుతున్నారు. కాలేజీ వెనుకభాగం మొత్తం నిండి ఉంది. బిల్డింగ్ శిథిలావస్థకు చేరిన విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతు కాలేజ్ నిర్వహిస్తున్న సిబ్బందిని, కార్పొరేషన్ అధికారులు ఇప్పటికైనా స్పందించి తక్షణమే ఇలాంటి బిల్డింగ్ పై చట్టపరంగా చర్య తీసుకొని విద్యార్థుల ప్రాణాలు రక్షించవలసిందిగా విద్యార్థులు కోరుతున్నారు.

## మంద కృష్ణ మాదిగను పరామర్శించిన దళిత గిరిజన బహుజన సాధికారత సంస్థ అధ్యక్షుడు : గంధం పుల్లయ్య



బోనకల్:సెప్టెంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: ఎస్సీ వర్గీకరణ అమలు చేసే బాధ్యతగా కేంద్ర పెద్దలను కలుసుకొనుటకు ఢిల్లీ వెళ్లిన మంద కృష్ణ మాదిగ ఢిల్లీ హోటల్ లో ప్రమాదవశాత్తు జారీ పడి కాలికి గాయం అవడం జరిగింది .ఢిల్లీలో వైద్యులు శాస్త్ర చికిత్స నిర్వహించగా నెల రోజుల తరవాత హైద్రాబాద్ లో తన స్వగృహం చేరుకున్నారు ఈ సమాచారం తెలుసుకున్న బోనకల్ మండల దళిత గిరిజన బహుజన సాధికారత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం పుల్లయ్య హైద్రాబాద్ లో కృష్ణ మాదిగ అన్నను ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గంధం పుల్లయ్య మాట్లాడుతూ మీరు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని అశిసులతో మళ్లీ ప్రజా ఉద్యమ సంగ్రామంలో కి వచ్చి బడుగు బలహీన సామాజిక వర్గాల ప్రజల పక్షాన పోరాడాలని ఎస్సీ వర్గీకరణ సాధించే దిశగా ముందుకు వెళ్లాలి అని ప్రార్థించారు.

## ఆళ్లపాడులో కరోనా వ్యాక్సిన్ కేంద్రం ఏర్పాటు



బోనకల్: సెప్టెంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధి లోని ఆళ్లపాడు గ్రామంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు ఆధ్వర్యంలో ఈరోజు పంచాయతీ కార్యాలయం నందు కరోనా వ్యాక్సిన్ కేంద్రం ఏర్పాటు చేయడమైనది. గ్రామంలోని ప్రజలందరూ 1వ వ్యాక్సిన్ వేసుకోవాలని ఈరోజు అందరికీ పూర్తి చేయాలని సర్పంచ్ ఆదేశించారు. అందువలన ప్రజలందరూ తప్పక వ్యాక్సిన్ వేయించుకొనుటకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు ఏఎన్ఎం తిరపతమ్మ,పంచాయతీ కార్యదర్శి పరశురామ్, ఆశా కార్యకర్త రత్నకుమారి మరియు అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.


**THE MERCANTILE CO-OP URBAN BANK (SECUNDERABAD) LIMITED**

TRUST + SERVICE ESTD : 1999

*(Estd. 1999- Regd.No. TA 1448)*

1st Floor, 2-4-56/2, M.G. Road, Secunderabad- 500 003,
Ph.No. 7661089222 / 7661085222,
E-mail id : ceo@themercantilebank.com, Website: www.themercantilebank.com

**BALANCE SHEET AS ON 31ST MARCH, 2021**
**(Prepared as per Schedule III, U/s No.29 of B.R.Act, 1949)**

| Particulars | Schedule No | As on 31.03.2021 | As on 31.03.2020 |
|---|---|---|---|
| **CAPITAL & LIABILITIES** | | | |
| 1. Capital | 1 | 15441100 | 15395100 |
| 2. Resrves & Surplus | 2 | 41286567 | 36053286 |
| 3. Deosits | 3 | 410923347 | 324983541 |
| 4. Brrowings | 4 | 0 | 0 |
| 5. ther Liabilities and Provisions | 5 | 20867957 | 19638011 |
| 6. Deferred Tax Liability | -- | 755750 | 755750 |
| **TOTAL** | | **489274721** | **396825688** |
| **ASSETS** | | | |
| 1. Cash and Balance with RBI | 6 | 5557468 | 3675531 |
| 2. Balances with Banks & Money at Call & Short Notice | 7 | 64144276 | 61536665 |
| 3. Investments | 8 | 219767340 | 142890340 |
| 4. Advances | 9 | 190223987 | 182437598 |
| 5. Fixed Assets | 10 | 1120413 | 1299843 |
| 6. Other Assets | 11 | 8461237 | 4985711 |
| **TOTAL** | | **489274721** | **396825688** |
| Contingent Liabilities | 12 | ----- | ---- |
| Significant Accounting Policies And Notes on Accounts | 18 | ----- | ---- |

**PROFIT & LOSS ACCOUNT FOR THE YEAR ENDED 31ST MARCH 2021**
**(Prepared as per Schedule III, U/s No.29 of B.R.Act, 1949)**

| Particulars | Schedule No | As on 31.03.2021 | As on 31.03.2020 |
|---|---|---|---|
| **I INCOME** | | | |
| Interest Earned | 13 | 34958663 | 35946701 |
| Other Income | 14 | 1070490 | 1288693 |
| **TOTAL** | | **36029153** | **37235394** |
| **II EXPENDITURE** | | | |
| Interest Expended | 15 | 22517365 | 19627889 |
| Operating Expenses | 16 | 7574767 | 9012562 |
| Provisions & Contingencies | 17 | 602875 | 1232000 |
| **TOTAL** | | **30695007** | **29872451** |
| **III PROFIT** | | | |
| Profit before Tax | | 5334146 | 7362943 |
| (-) Provision for Taxation | | | |
| (a) Income Tax paid in Advance | | 1240844 | 1760244 |
| (b) Income Tax Excess Prov. Made | | 3730 | 84770 |
| **TOTAL OF (a+b)** | | **1244574** | **1845014** |
| (+) Deferred Tax (Liabilities)/Asset | | 0 | 0 |
| **Net Profit for the Year** | | **4089572** | **5517929** |

| | | | |
|---|---|---|---|
| Sd/- | Sd/- | Sd/- | Sd/- |
| Hashmukh P. Davda | Purushotham C Jhamnani | Jeevan Agarwal | A. Rajeswara Rao |
| Chairman | Vice-Chairman | Director | Chief Executive Officer |

**For M/s. Sumit Agarwal & Associates**
**Chartered Accountants.**
**Firm Reg No.012410S**
**Sd/-**
**(CA.Sumit Agarwal )**
**M.No.212653**

**Place : Secunderabad**
**Date : 11/08/2021**

# ప్రజాపాలన

## సంపాదకీయం

బుధవారం 29, సెప్టెంబరు 2021

# పాక్, చైనాలను బోనెక్కించారు!

డెబ్బయ్యొక్క సంవత్సరాల వయస్సులో మోదీ 65 గంటల సుడిగాలి అమెరికా పర్యటనలో అగ్రదేశాధినేతలతో పాటు అయిదుగురు అగ్రశ్రేణి వ్యాపారవేత్తలతో సమావేశం కావడం, నిర్విరామంగా 24 సమావేశాలు నిర్వహించడం, తిరిగి వచ్చిన వెంటనే నూతన పార్లమెంటు భవన నిర్మాణంతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించడం... అలసట ఎరుగని ఆయన వ్యక్తిత్వాన్ని స్పష్టం చేస్తోంది. 'భారతదేశంలో చాయ్ అమ్మినవాడు ఇవాళ మీ ముందు నాలుగోసారి నిలుచుని మాట్లాడగలుగుతున్నాడు. ఇది మా దేశ ప్రజాస్వామ్య ఘనత' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ గత శనివారం నాడు ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీలో చెప్పారు. ఒక చాయ్ వాలా గుజరాత్ రాష్ట్రంలో పదమూడేళ్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నెరవేర్చి, తర్వాత ఏడేళ్లుగా ప్రధానమంత్రిగా కొనసాగుతుండడం, మొత్తం ఇరవైయేళ్ళపాటు అధికారంలో నిరాఘాటంగా కొనసాగడం, నాలుగు సార్లు ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీలో ప్రసంగించడం%--% ప్రజాస్వామ్యంలో అద్భుతం. అసలు మోదీ ప్రయాణమే ప్రజాస్వామ్య విజయానికి చిహ్నం. 76వ ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీలో ఇటీవల నరేంద్ర మోదీ తొలివక్తగా ఇరవైరెండు నిమిషాలు ప్రసంగించారు. అందులోనూ ఆయన ప్రతిమాటలో భారతదేశ ఔన్నత్యం తొణికిసలాడింది. 'భారతదేశం అభివృద్ధి చెందితే ప్రపంచం అభివృద్ధి చెందుతుంది. భారత్?లో పరివర్తన జరిగితే ప్రపంచంలో పరివర్తన జరుగుతుంది' అని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న దేశాలను మోదీ చీల్చి చెండాడారు. తిరోగమన ఆలోచనా విధానం ఉన్న దేశాలు ఉగ్రవాదాన్ని ఒక రాజకీయ ఉపకరణంగా వాడుకుంటున్న విషయాన్ని ప్రపంచం దృష్టికి తీసుకువచ్చారు. అఫ్ఘానిస్థాన్‌లో ఉన్న సున్నితమైన పరిస్థితిని స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకోకుండా అన్ని దేశాలూ కలిసికట్టుగా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. సముద్ర జలాలను, జలవనరులను పరిరక్షించుకోవాలని, సముద్ర జలాలను ఎవరూ తమ విస్తరణకు ఉపయోగించుకోకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు. మోదీ ఈ మాటల ద్వారా ఏ దేశాలపై తన దాడి ఎక్కుపెట్టారో ప్రపంచానికి అర్థమైంది. ఉగ్రవాదాన్ని పావుగా వాడుకుంటూ, అఫ్ఘాన్ నేలను స్వప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్న పాకిస్థాన్‌ను, ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనా దుందుడుకుగా చేస్తున్న విస్తరణనూ ఆయన తీవ్రంగా విమర్శించారు. 'సరైన చర్యను సరైన సమయంలో తీసుకోకపోతే కాలమే ఆ చర్యల్ని విఫలం చేస్తుంది' అని క్రీస్తు పుట్టకముందు 375 బిసిలో భారతీయ మేధావి చాణక్యుడు చెప్పిన మాటల్ని ఆయన ఐక్యరాజ్యసమితిలో 109 దేశాల ప్రతినిధుల ముందు గుర్తు చేశారు. 'ఐక్యరాజ్యసమితి కూడా తన ఉనికిని అర్థవంతం చేసుకోవాలంటే తన సామర్థ్యాన్ని, విశ్వసనీయతను పెంచుకోవాలి' అని ధైర్యంగా ప్రకటించారు. అమెరికాలో మోదీ మూడు రోజుల పర్యటన ఆయన లక్ష్యాలకు అనుగుణంగా సాగింది. అఫ్ఘాన్‌లో ఉగ్రవాదానికి చేయూతనిచ్చి పబ్బం గడుపుకోవాలనుకుంటున్న పాకిస్థాన్ ప్రయత్నాలనూ అన్ని దేశాలు గమనిస్తున్నాయి. నిజానికి పాకిస్థాన్‌ను ఉగ్రవాద దేశంగా తీర్మానించాలని భారత్ గతంలో చేసిన వాదనలను అగ్రరాజ్యాలు ఒకప్పుడు పట్టించుకోలేదు. సెప్టెంబర్ నెల ప్రపంచం మరిచిపోలేని నెల. ఇరవయ్యేళ్ళ క్రితం ఇదే సెప్టెంబరు 11న అమెరికాలో ఉగ్రవాదం సృష్టించి భీభత్సం ప్రపంచమంతటికీ గుర్తుంది. ఇవాళ ఉగ్రవాదమే జీవనోపాధిగా బతుకుతున్న పాకిస్థాన్ ఈ భీభత్సానికి కారకులైన వారిని ప్రోత్సహించిన విషయం కూడా ప్రపంచానికి తెలిసిన విషయమే. అయినప్పటికీ సాధారణ అసెంబ్లీలో కశ్మీరు అంశాన్ని లేవనెత్తి, ఉగ్రవాదులను స్వాతంత్ర్య పోరాటయోధులుగా అభివర్ణించేందుకు వీడియో ప్రసంగం ద్వారా పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అంతకుముందు చేసిన విఫలయత్నాన్ని పాకిస్థాన్ జర్నలిస్టులే తీవ్రంగా విమర్శించారు. ముజాహిదీన్లను ఒకప్పుడు అమెరికా అధ్యక్షుడు రీగన్ వైట్ హౌసుకు పిలిపించారంటూ ఆయన తప్పుడు సమాచారాన్ని ప్రకటించడం హాస్యాస్పదంగా మారింది. అత్యంత ప్రతిష్ఠాత్మక వేదికపై ఫేక్ న్యూస్ ద్వారా స్వదేశాన్ని సమర్థించే ప్రయత్నం చేయడం వల్ల అంతర్జాతీయంగా పాక్ పరువు పోయిందని ఆ దేశపు మహిళా జర్నలిస్టు ఘరీదా ఫరూఖీ ట్వీట్ చేశారు. ఇమ్రాన్ ఖాన్ ప్రసంగాన్ని భారత్ పూచికపుల్లలా తీసి పారేసింది. ఐక్యరాజ్యసమితిలో భారత్ తరఫున ఫస్ట్ సెక్రటరీగా పనిచేస్తున్న ఒక పాతికేళ్ళ యువతి స్నేహా దుబే ఇమ్రాన్ ఖాన్ ప్రసంగాన్ని తీవ్రంగా ఖండించి ఒక్కో మాటనూ తుత్తునియలు చేశారు: 'ఐక్యరాజ్యసమితి నిషేధించిన ఉగ్రవాదుల్లో అత్యధికులకు పాకిస్థాన్ ఆశ్రయమిస్తున్న మాట వాస్తవం కాదా? ఒసామా బిన్ లాడెన్ పాక్‌లో తలదాచుకున్న మాట వాస్తవం కాదా? ఆయనను ఇప్పటికీ అమరుడుగా పాక్ నాయకత్వం కీర్తిస్తున్న మాట సత్యం కాదా? ఇమ్రాన్ ఖాన్ జీ, భారత్ గురించి తప్పుడు ప్రచారం చేయకండి. భారత్ కోట్లాదిమంది మైనారిటీలు సురక్షితంగా నివసిస్తున్న బహుళ ప్రజాస్వామ్య దేశం. ముందు మీరు కశ్మీరులో అక్రమంగా స్వాధీనపరుచుకున్న ప్రాంతాలను ఖాళీ చేయండి,' అని ఈ యువ దౌత్యవేత్త గర్జించడం మొత్తం ప్రపంచంలో భారతీయులను గర్వపడేలా చేసింది. మోదీ తన మూడురోజుల పర్యటనలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఉపాధ్యక్షురాలు కమలాహారిస్, ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మారిసన్, జపాన్ ప్రధాని యోషిగా సుగే... వీరితో వాషింగ్టన్ డీసీలో అమెరికా అధ్యక్ష నివాసమైన వైట్ హౌసులో విజయవంతంగా చర్చలు జరిపారు. క్వాడ్ గ్రూప్ దేశాల తొలి ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. సాధారణ అసెంబ్లీలో మోదీ పరోక్షంగా ప్రస్తావించిన అంశాలపైనే ఈ దేశాధినేతలు అత్యంత కీలక సమాలోచనలు జరిపారు. చైనా విస్తరణ, అఫ్ఘాన్‌లో పరిణామాలు ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చాయి. ఈ పర్యటనలో భారత దేశానికి ఇచ్చిన ప్రాధాన్యత సామాన్యమైనది కాదు. ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న ఉగ్రవాదం, విస్తరణ, మాదకద్రవ్యాలు మొదలైన విషయాల్లో భారత్?ను భాగస్వామి చేసుకోవడం మన దేశానికి అంతర్జాతీయ సంబంధాల్లో లభిస్తున్న ప్రాధాన్యానికి నిదర్శనం. ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో భారత్?కు శాశ్వతసభ్యత్వం లభించేందుకు మద్దతునిస్తామని, అణు సరఫరాల దేశాల్లో భారత్?ను చేర్చుకుంటామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించడమే కాక, భద్రతామండలికి గత ఆగస్టులో బలమైన నాయకత్వం అందించినందుకు మోదీని ప్రశంసించారు. డెబ్బయ్యొక్క సంవత్సరాల వయస్సులో మోదీ 65 గంటల సుడిగాలి అమెరికా పర్యటనలో అగ్రదేశాధినేతలతో పాటు అయిదుగురు అగ్రశ్రేణి వ్యాపారవేత్తలతో సమావేశం కావడం, నిర్విరామంగా 24 సమావేశాలు నిర్వహించడం, తిరిగి వచ్చిన వెంటనే నూతన పార్లమెంటు భవన నిర్మాణంతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించడం... అలసట ఎరుగని ఆయన వ్యక్తిత్వాన్ని స్పష్టంచేస్తోంది. ఈ అలుపెరగని యోధుడు మనదేశానికి నాయకత్వం వహించడం మనం గర్వించదగ్గ విషయం.

# రైతుకు అండగా...

కేంద్రం కొత్త సాగుచట్టాలు చేసి ఏడాది పూర్తయిన నేపథ్యంలో, సోమవారం నలభై రైతుసంఘాలతో కూడిన సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన దేశవ్యాప్త బంద్ విజయవంతమైందని రైతు నాయకుడు రాకేష్ తికాయత్ ఎంతో సంతోషంతో ప్రకటించారు. సాగుచట్టాలపై రైతుల వ్యతిరేకత ఏవో నాలుగు ఉత్తరాది రాష్ట్రాలకే పరిమితమంటున్నవారి నోళ్ళను ఈ బంద్ బంద్ చేయించిందని స్వరాజ్ ఇండియా నాయకుడు యోగేంద్ర యాదవ్ ఉత్సాహంగా వ్యాఖ్యానించారు. దేశ ఉత్తర దక్షిణాలే కాదు, చివరకు ఈశాన్యంలో సైతం బంద్‌కు విశేష మద్దతు లభించిందన్నారు ఆయన. గత పదినెలలుగా ఒంటరిపోరాటం చేస్తున్న తమకు ఈ భారత్ బంద్ విజయంతో కొత్త ఉత్సాహం సమకూరిందని, మరో పదేళ్ళయినా పోరాడగలిగే శక్తి లభించిందని రైతు నాయకులు చెబుతున్నారు. బంద్‌కు పిలుపునిచ్చినవారు అది విజయవంతమైందని చెప్పుకోవడంలో విశేషమేమీ లేదు కానీ, వివిధ రాజకీయపక్షాల, కార్మిక సంఘాల విస్తృత భాగస్వామ్యం వల్ల ఈ మారు అది విశేష ప్రభావం చూపిన మాటైతే నిజం. రాజకీయ ప్రయోజనాల రీత్యానే కావచ్చును కానీ, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యక్ష, పరోక్ష సహకారం కూడా ఆయా రాష్ట్రాల్లో ఇది పరిపూర్ణం కావడానికి ఉపకరించింది. కొన్ని రాష్ట్రాల్లో ఎన్నికలు జరగబోతూండడమూ, కరోనా కాస్తంత తగ్గుముఖం పట్టడమూ క్షేత్రస్థాయిలో నిరసన కార్యక్రమాల ఉధృతికి కారణం కావచ్చు. పదిగంటల పాటు వాణిజ్య వ్యాపార సంస్థలు, మార్కెట్లు, రవాణావ్యవస్థలు స్వచ్ఛందంగా స్తంభించిపోయాయని నిర్వాహకులు అంటున్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో భారీ ట్రాఫిక్ జామ్ అటుంచితే, పలు ఉత్తరాది రాష్ట్రాల్లో రైలు సర్వీసులను కూడా ఈ బంద్ ప్రభావితం చేసింది. కేంద్రప్రభుత్వంతో మారోమారు చర్చలకు తాము ఇప్పటికీ సిద్ధమేనని బంద్ అనంతరం రాకేష్ తికాయత్ స్పష్టం చేశారు.



సాగుచట్టాలకు వ్యతిరేకంగా సంవత్సరకాలంగా రైతులు చేస్తున్న ఆందోళన పట్ల కేంద్రప్రభుత్వం నిర్దయగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అప్రదిష్ట ఎదుర్కొంటోంది. పేరుకు పదకొండు విడతలుగా చర్చలు సాగించినా, రైతుల ప్రధాన డిమాండ్లకు ప్రభుత్వం లొంగినదేమీ లేదు. ప్రాణాలైనా అర్పిస్తాం కానీ, ఈ వివాదాస్పద వ్యవసాయచట్టాలను మాత్రం అమలు కానివ్వబోమని రైతు నాయకులు సోమవారం మరోమారు ప్రతినబూనారు. ఎండకూ వానకూ వెరవకుండా, వాటిని మించిన ఈ కరోనా కాలంలో రైతులు సుదీర్ఘకాలంగా కొనసాగిస్తున్న ఈ ఉద్యమం దానికదే క్రమేణా నీరసపడుతుందనీ, ప్రజల దృష్టికి దూరమైపోతుందనీ పాలకులు భావిస్తున్నట్టుంది. ఐక్యరాజ్యసమితి ప్రసంగంలో ప్రధాని నరేంద్రమోదీ మిగతా ప్రపంచానికి తనను ఉదాహరణగా చూపుతూ భారత ప్రజాస్వామ్యాన్ని ఘనంగా కీర్తించారు. కానీ, ప్రజాస్వామ్యానికి కీలకమైన చర్చ, స్వేచ్ఛ ఇత్యాది విలువల విషయంలో ఆయన ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరిస్తున్నదో తెలియనిదేమీ కాదు. కీలకమైన బిల్లులను చర్చ లేకుండా దాటించేయడం, రచ్చ చేస్తున్నారంటూ విపక్షాలపై ఎదురుదాడి చేయడం ఒక విధానంగా అధికారపక్షం కొనసాగిస్తున్నది. కొత్తసాగుచట్టాలు సహా కీలక నిర్ణయాలు వేటిపైనా చట్టసభల్లో లోతైన చర్చ జరిగిందేమీ లేదు. లక్షలకోట్ల ఆస్తులున్న జీవితబీమాను ఆర్పేయడానికీ, స్టీల్‌ప్లాంట్ వంటివి అమ్మేయడానికీ పాలకులు కంకణం కట్టుకున్నారు. మానిటైజేషన్ వంటి మారుపేర్లతో దేశ ఆస్తులను కార్పొరేట్లకూ, బడాబాబులకూ కట్టబెట్టే కార్యక్రమం సాగుతోంది. కీలకమైన రంగాల్లో విలువైన ఆస్తిపాస్తులను కుబేరులకు అడ్డతోవన అమ్మివేసేందుకు సరికొత్తదారులు, పదాలు, ప్రణాళికలు పుట్టుకొస్తున్నాయి. రాష్ట్రాల పరిధిలోని రంగాలను స్వాధీనం చేసుకొనే ప్రయత్నం ఒకటి క్రమపద్ధతిన సాగుతోంది. కొత్త సాగుచట్టాలు రాజ్యాంగబద్ధం కావనీ, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం వీటిని తెచ్చిందని రైతు నాయకులు గుర్తుచేస్తున్నారు. రైతులను, వినియోగదారులను, ప్రజాపంపిణీ వ్యవస్థమీద ఆధారపడిన కోట్లాదిమంది బడుగుజీవులను బలిపెట్టి బడాకంపెనీలకు మేలుచేయడానికే ప్రభుత్వం వీటిని తెచ్చిందని వారి వాదన. రాబోయే రోజుల్లో రైతు ఉద్యమానికి మరిన్ని వర్గాల నుంచి విస్తృతమైన మద్దతు సమకూరబోతున్నదని సోమవారం బంద్ హెచ్చరిస్తున్నది. పాలకులు ఇకనైనా తమ అడ్డగోలు వాదనలకు, అమానవీయమైన నిర్లక్ష్యానికీ స్వస్తి చెప్పి రైతు శ్రేయస్సుకు కట్టుబడటం ఉత్తమం.

# నిఘాను చట్టబద్ధం చేసింది కాంగ్రెస్సే

దేశవిదేశాల నుంచి నిత్యం వచ్చే లక్షలాది ఫోన్‌కాల్స్ ఇంటర్నెట్ సందేశాలలో అనేకం భారతీయ నిఘావర్గాలు పరిశీలిస్తూ, అవసరమైనప్పుడు ప్రభుత్వవర్గాలను అప్రమత్తం చేస్తుండడం భద్రతాపరమైన ఒక ప్రక్రియ. పౌరుల ఫోన్ సంభాషణలు వినడానికి, డిజిటల్ సమాచారాన్ని వీక్షించడానికి చట్టబద్ధ అనుమతి ఉన్న అతి కొన్ని దేశాలలో భారత్ ఒకటి. టెలిఫోన్ ట్యాపింగ్ అనేది ఇప్పుడే కొత్తగా పుట్టుకొచ్చింది కాదు, బ్రిటిష్ కాలం నుంచి నేటి వరకు కొనసాగుతున్న వ్యవహారమే. భారతదేశంలో ప్రతిరోజు దాదాపు పదిలక్షలకు పైగా ఫోన్‌కాల్స్‌ను కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలోని ఏడు నిఘా సంస్థలు పరిశీలిస్తుంటాయి. విదేశాలలోని భారతీయ దౌత్యకార్యాలయాలలో కేంద్రీకృతమై ఉండే 'రా' నిఘా విభాగం కూడా అందులో ఒకటి. ఫోన్లు, మెసేజీలను ట్యాపింగ్ చేసే రాష్ట్రాలలో తెలంగాణ సైతం ఉంది. జాతిభద్రత, శ్రేయస్సు కోసం ఉగ్రవాదులు, నేరస్థులపై సారించవలసిన నిఘా నేత్రం పాలకుల విధానాలను విమర్శించే వారిని వెంటాడడం అనేది భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో జరుగుతోంది. ఇటీవలికాలంలో అసమ్మతి గళాలను పాలకులు నిర్దాక్షిణ్యంగా అణిచివేస్తున్న నేపథ్యంలో పెగాసస్ ఉదంతానికి ప్రాధాన్యం లభించింది. జాతిభద్రత పేరిట తమ ప్రత్యర్థులు, పాత్రికేయులు ఇతర వ్యక్తుల గోప్యతను హరించడంలో నరేంద్ర మోదీ కంటే ముందు ఉన్న ప్రధానులందరికీ భాగస్వామ్యం ఉంది. వారంతా తమకు తోచిన విధంగా ప్రత్యర్థుల ఫోన్లను ట్యాపింగ్ చేయించారు. అయితే, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం ఆసరాతో ఇప్పుడు ఒక అడుగు ముందుకు వేసి అత్యాధునిక పెగాసస్ సాఫ్ట్‌వేర్‌ను వినియోగించినట్లు వెల్లడి కావడం రాజకీయంగా దుమారం రేపుతోంది. ఇది ముమ్మాటికీ రాజద్రోహమని కాంగ్రెస్




అంటోంది కానీ, ఇందిరాగాంధీ హయంలో ముఖ్యమంత్రుల ఫోన్లు, రాజీవ్ హయాంలో కేంద్ర మంత్రుల ఫోన్లు ట్యాపింగ్కు గురయ్యాయి. చివరకు కాంగ్రెస్ తన హయాంలో, ఒక్క ఫోన్లే కాదు సర్వవిధాల సమాచారాన్ని సేకరించడానికి చట్టబద్ధ వ్యవస్థకు 2011లోనే శ్రీకారం చుట్టింది. దీని ద్వారా సర్వీస్ ప్రొవైడర్లతో సంబంధం లేకుండా, శాంతిభద్రతలు రాష్ట్రాల అంశమైనప్పటికీ వాటి ప్రమేయం లేకుండా నేరుగా కేంద్రమే ఫోన్లు, మెసేజీలు, మెయిళ్ళు, ఫోటోలు వగైరా సేకరించే సెంట్రల్ మానిటరింగ్ సిస్టం (సియంఎస్) విధానాన్ని 800 కోట్ల రూపాయలతో ప్రారంభించింది. సియంయస్ విధానం ఎదుటి వారికి తెలియకుండా వారి ఫోన్ల సంభాషణను, మెసేజీలను, ఫోన్‌లోని ప్రతి అంశాన్ని గమనిస్తూ నిక్షిప్తం చేస్తుంది. నాట్ గ్రిడ్ విధానం అనేది పౌరుడికి సంబంధించిన 21 రకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోగలుగుతుంది. అదే విధంగా, నెట్రా అనేది ఒక్క సామాజిక మాధ్యమాలలోనే కాదు, మన కంప్యూటర్‌లో ఏమేం ఉన్నాయో తెలుసుకోగలుగుతుంది. వ్యక్తిగత గోప్యతను హరించే ఈ మూడు నిఘా విధానాలు కూడ భారతదేశంలో చట్టబద్ధంగా అమలులో ఉన్నాయి. వీటిని రూపొందించింది కూడ కాంగ్రెస్సే. ఒక మనిషి కదలికలతో పాటుగా అతని ఆలోచనాసరళిని కూడ గమనించే ఈ నిఘా వ్యవస్థను, ప్రత్యేకించి సియంఎస్‌ను బలోపేతం చేయడానికి బిజెపియేతర పార్టీల పాలనలో ఉన్న తెలంగాణ, కేరళ రాష్ట్రాలు పూర్తిగా సహకరించాయి. ఆవిర్భావమే యుద్ధాలతో మొదలై ఇప్పటికీ నిరంతర ఉద్రిక్తతలతో, చుట్టూ బలీయమైన అరబ్బు దేశాల మధ్యలో ఉన్న ఇజ్రాయేల్ నిఘా సాంకేతిక పరిజ్ఞానానికి పెట్టింది పేరు. భౌగోళికంగా చిన్నదైనప్పటికీ అధునిక సాంకేతిక పరిజ్ఞానం విషయంలో అగ్రరాజ్యాల సరసన ఉంటుందది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ల అణచివేత నుంచి సైబర్ నిఘా వరకు భారతదేశానికి ఇజ్రాయేల్ తోడ్పాటు అందించింది. తన పౌరులపై ఉన్న నిఘా కారణంగానే కరోనా వ్యాప్తి నిర్మూలనలో, ఒక్క మధ్యప్రాచ్య దేశాలలోనే కాదు యావత్తు ప్రపంచంలోనే స్వల్పవ్యవధిలో మహమ్మారి వ్యాప్తిని ఆ దేశం విజయవంతంగా నియంత్రించగలిగింది. ఇజ్రాయేల్‌కు అనేక అరబ్బుదేశాలతో దౌత్యసంబంధాలు లేనప్పటికీ లోపాయికారీగా వాటికి నిఘా సహకారాన్ని అందిస్తుందని అంటుంటారు.

కీలకమైన ఒక అరబ్బు దేశానికి చెందిన నిఘా అధికారిని, ప్రపంచంలోని ఏ ప్రాంతం నుంచయినా ఒక ఐ ఫోన్ కొనుగోలు చేసి అందులో సిమ్‌కార్డు వేసి దాని నెంబర్‌ను చెప్పమని అడిగి, వెంటనే దాన్ని హ్యాక్ చేసి ప్రదర్శించినట్లుగా వాషింగ్టన్ పోస్టు వెల్లడించిన కథనం పెగాసస్ సామర్థ్యానికి ప్రతీక. ఫోన్లను హ్యాకింగ్ చేసే విభిన్న రకాల సాఫ్ట్‌వేర్లను అనేకదేశాలు వినియోగిస్తున్నా పెగాసస్ అందులో అత్యాధునికమైంది. అన్ని రకాల ఆండ్రాయిడ్, ఐఓయస్, బ్లాక్‌బెర్రీ వంటి తాజా ఆపరేటింగ్ సిస్టంలున్న ఫోన్లను ఇది సునాయసంగా హ్యాక్ చేయగలుగుతుందనే వార్తలు వచ్చాయి. దేశ సరిహద్దు ఆవలి శత్రువులపై ఎక్కుపెట్టాల్సిన నిఘా పరిజ్ఞానాన్ని, పదునైన చట్టాలను పాలకులు తమను ప్రశ్నిస్తున్న గొంతుకలపై వినియోగిస్తుండడమే ఇప్పుడు ఆందోళన కలిగిస్తున్న అంశం.

# కరోనాతో సీజనల్ వ్యాధులు మాయం

హైద్రాబాద్,సెప్టెంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి:సీజనల్? వ్యాధులు తగ్గుముఖం పట్టాయి. కరోనా ? నియంత్రణలో భాగంగా చేపట్టిన ముందు జాగ్రత్త చర్యలే సీజనల్? వ్యాధులు ప్రబలకుండా అడ్డుకోగలిగాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆఫీసర్లు చెబుతున్నారు. గతేడాది ఇదే రోజుల్లో డెంగీ, చికున్ గున్యా, మలేరియా, వైరల్? ఫీవర్స్? విజృంభించాయి. కానీ ప్రస్తుతం వరుసగా వర్షాలు పడుతున్నా సీజనల్? వ్యాధుల ప్రభావం మాత్రం అంతగా కనిపించడం లేదు. కరోనా?ను అరికట్టేందుకు గ్రామాలు, పట్టణాల్లో శానిటైజేషన్? చేయడంతో పాటు, పారిశుధ్య కార్యక్రమాలూ చేపట్టారు. దీంతో డెంగీ, మలేరియా వంటి రోగాలు సోకడం లేదని అధికారులు చెబుతున్నారు.వచ్చిపోయే వైరల్? ఫీవర్స్? కంటే డెంగీ జ్వరం అత్యంత ప్రమాదకరమైందని వైద్యాధికారులు అంటున్నారు.

గతేడాది జనవరి నుంచి సెప్టెంబర్? వరకు 79 డెంగీ కేసులు నమోదయ్యాయి. 32 చికున్ గున్యా, 18 స్వైన్? ఫ్లూ, మరో 16,285 వైరల్ ఫీవర్ కేసులు నమోదయ్యాయి. కానీ ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్? వరకు 16 డెంగీ కేసులే నమోదుకాగా, ముగ్గురికి చికున్ గున్యా సోకింది. ఈ కేసులు కూడా జనవరి నుంచి ఏప్రిల్? వరకు నమోదైనవే. ఆ తర్వాత మే నుంచి ఇప్పటివరకు జిల్లాలో డెంగీ, చికున్ గున్యా కేసులు నమోదు కాలేదు. వైద్య ఆరోగ్య శాఖ లెక్కల ప్రకారం సీజనల్ ఫీవర్స్? వానాకాలంలోనే ఎక్కువగా వస్తుంటాయి. గతేడాది మార్చి, ఆగస్టు, సెప్టెంబర్?లోనే ఎక్కువ మంది డెంగీ బారినపడ్డారు. వైరల్? ఫీవర్స్? కూడా ఈ రెండు నెలల్లోనే ఏడు వేల మందికి సోకాయి. స్వైన్? ఫ్లూ కేసులు కూడా పూర్తిగా తగ్గుముఖం పట్టాయనే చెప్తున్నారు.కరోనా నియంత్రణలో భాగంగా ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రాకుండా పాటిస్తున్న జాగ్రత్తలతోనే రోగాలు మాయం అవుతున్నాయని డాక్టర్లు అంటున్నారు. ప్రధానంగా అంటువ్యాధులు ప్రబలకుండా మాస్కులు ధరించడంతో పాటు, ఫిజికల్ డిస్టెన్స్ పాటించడం అలవాటు చేసుకున్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఇండ్లు, అపార్ట్ మెంట్లలో ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేసుకుంటున్నారు. దీంతో దోమల వ్యాప్తి తగ్గి డెంగీ, మలేరియా జ్వరాలు కంట్రోల్ లో ఉన్నాయని తెలుస్తోంది.వైరల్? ఫీవర్స్? కాకుండా సాధారణ జ్వరాలే ఎక్కువగా వస్తున్నాయి. ఈ సీజన్? లో ఇప్పటివరకు సుమారు ఏడు వేల కేసులు నమోదయ్యాయి. జనవరి, ఫిబ్రవరి, జులై, ఆగస్టులోనే జ్వరం కేసులు రికార్డయ్యాయి. అయితే ఇవన్నీ కూడా సాధారణ జ్వరాల కిందనే ట్రీట్? చేస్తున్నారు. టైఫాయిడ్? జ్వరంతో వచ్చిన రోగులు 363 మంది ఉన్నారు. కరోనా సింప్టమ్స్



లో జ్వరం, దగ్గు, జలుబు కూడా ఉండడంతో అన్నింటికీ కలిపి ఒకటే ట్రీట్ మెంట్ ? ఇస్తున్నారు. అంటే జ్వరంతో వచ్చిన వారిని రెండు, మూడు రోజులు వైద్యుల పర్యవేక్షణలో ఉంచుతున్నారు. ఆ తర్వాత కరోనా టెస్టులకు సిఫార్సు చేస్తున్నారు. ఎక్కువ మంది పేషెంట్లలో సాధారణ జ్వరంతో వచ్చిన వాళ్లే ఉన్నారని డాక్టర్లు చెప్తున్నారు. మార్చి నుంచి ఇప్పటివరకు జిల్లా ప్రజలు కరోనాతోనే పోరాడుతున్నారు. ఇప్పటివరకు 14 వేల పాజిటివ్? కేసులు నమోదయ్యాయి. ఇందులో ఐదు వేల కేసులు యాక్టివ్ ?గా ఉన్నాయి.

రికవరీ పర్సంటేజీ మెరుగ్గానే ఉన్నప్పటికీ రోజుకు మూడు వేల మందికి టెస్టులు చేస్తున్నారు. కనీసం 300 మందికి పాజిటివ్? వస్తోంది. ఈ వైరస్?లో భాగంగానే జ్వరం, ఫ్లూ లక్షణాలు కూడా ఉన్నాయి.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ



హైదరాబాదు 28 సెప్టెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: పాటిమట్లలో వెలసిన బహుజనుల ఆరాధ్య దైవం అంబేద్కర్. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసీం చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ. యాదాద్రి–భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసీం చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరిగిందన్నారు. తదుపరి చిరుమూర్తి యాదయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారన్నారు. అంతకు ముందు ఆట పాటలతో డప్పు వాయిద్యాలకు అనుగుణంగా డ్యాన్స్ లు చేస్తూ మహిళా మణులు కోలాటం ఆడుతూ పెద్ద ఎత్తున గ్రామంలో ఊరేగింపు నిర్వహించి ప్రొఫెసర్ ఖాసీంకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు నినాదాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. తదుపరి ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఖాసీం చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ జరిగింది. అంబేద్కర్ విగ్రహదాత అయిన కురుమేటి నవీణ్ ను ప్రజలందరు కొనియాడారు. ఈ కార్యక్రమానికిఅధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసినందుకు సభాధ్యక్షుడు చిరుమూర్తి యాదయ్య పేరు పేరునా అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ కార్యక్రమం జరిపామని తెలిపారు.

## ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని వెంటనే పూర్తి చేయాలి




ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28 ప్రజా పాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని వినోబా నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి. ఈసందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2008లో ప్రారంభించిన డిగ్రీ కళాశాల ఇప్పటికి ఇంటర్ కళాశాలలోనే షిఫ్టింగ్ పద్దతిలో కొనసాగుతోందని, దీంతో అటు ఇంటర్ విద్యార్థులకు ఇటు డిగ్రీ విద్యార్థులకు న్యాయం జరగటం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. 2016లో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారని, పనులు మాత్రం నత్తనడకన కొనసాగుతున్నాయని అన్నారు. వెంటనే నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో తెలంగాణ పౌరస్పందన జిల్లా అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు అజ్మత్ ఖాన్, జిల్లా నాయకులు పి.కోట, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.శంకర్, డివిజన్ కార్యదర్శి పి.జగన్, మండల కార్యదర్శి మస్కు చరణ్ , నాయకులు రాఘవేందర్, ఉదయ్, వినోద్, తరంగ్, చిరు, తరుణ్, మనీష్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## అడవిబిడ్డల జోలికి వస్తే కేసీఆర్ పతనం తప్పదు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు ,సెప్టెంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి:మండలంలోని రాంపురం ఎలక లోడ్డు పోడు భూముల ను సందర్శించిన సిపిఐ వైరా డివిజన్ నాయకురాలు భానోత్ విజయ్ భాయ్. ఎన్నో సంవత్సరాల నుంచి అడవిలో తల్లిలాంటి అనుబంధం అడవిలో పుట్టాను చెట్టు ను నమ్ముకుని పోడు సాగు దారు జీవనం కొనసాగిస్తుంటే హరితహారం పేరుతో టిఆర్ఎస్ ప్రభుత్వం లాక్కోవాలని చూస్తుందని పోడు సాగు దారులకు సిపిఐ అండగా ఉంటుందని వైరా నియోజకవర్గ నాయకురాలు భానోత్ విజయ బాయ్ తెలిపారు మంగళవారం మండలంలో పోడు సందర్శన యాత్ర నిర్వహించారు పోడు సాగు దారులనుఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని 2006లో అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని పోడు రైతుల పై నిర్బంధాలకు స్వస్తి చెప్పాలని తెలంగాణ రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుకను నొక్కి వేసే ప్రయత్నం జరుగుతుందని పోడు సాగు దారులను ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వం బెదిరిస్తూ అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని వారిపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో 5 లక్షల ఎకరాల్లో హరితహారం పేరుతో పంట భూములు లాక్కొని మొక్కలు నాటుతున్న రని తెలంగాణలో పోడు సాగు దారులనుభయభ్రాంతులకు గురి చేస్తున్నారు చరిత్రలోనే ఎంతోమంది పాలకులు హిట్లర్ బ్రిటిష్ నైజాంపాలకులను పారదోలిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలకు ఉందని హెచ్చరించారు రేపు ఉదయం 10 గంటలకు కొత్తగూడెం క్లబ్ లో పోడురైతు పొలికేక సదస్సు జరుగుతుందని ఈ సదస్సుకు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు సిపిఐ వైరా డివిజన్ మాజీ కార్యదర్శి చంద్ర నరేంద్ర కుమార్ ఎల్లంకి మధు షేక్ నాగుల్ మీరా కొండ వీరయ్య, భానోత్ రాజు , మాడి నాగేశ్వరరావు , మాలోత్ వెంకట్రామ్, గూగుల్లో దేవి, బానోత్ కుమారి, తదితరులు పాల్గొన్నారు

## పోడు భూములకు పట్టాలివ్వాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు, సెప్టెంబర్ 28 ,ప్రజా పాలన ,ప్రతినిధి, అక్టోబర్–5 జాతీయ రహదారుల దిగ్బంధం పిలుపును విజయవంతం కొరతూ, హరితహారం పేరుతో పోడు సాగు దారులపై దాడులు దౌర్జన్యాలు అక్రమ కేసులను నిలుపుదల చేయాలని, సెప్టెంబర్ 29న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే అఖిలపక్ష పార్టీ ఆధ్వర్యంలో సదస్సు ను జయప్రదం చేయాలని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు లిఆవునూరి మధు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం పేరుతో మొక్కలు నాటుతు పోడు భూములను బలవంతంగా లాక్కొంటుందని ఎన్నో ఏళ్లుగా సాగుచేసుకుంటున్న పోడు రైతుల పై ఫారెస్ట్ అధికారులతో టిఆర్ఎస్ ప్రభుత్వం దాడులు చెపిస్తుందని వెంటనే ఫారెస్ట్ అధికారులు దాడులు ఆపాలని డిమాండ్ చేసారు.పోడు రైతుల దగ్గర నుండి భూములు లాక్కుని ఖనిజ సంపద కార్పొరేట్ కంపెనీలకు అప్ప చెప్పేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఎన్నికల ముందు పోడు రైతులకు పట్టా హక్కులు కల్పిస్తామని వాగ్దానం చేసి ఈరోజు ముఖ్యమంత్రి ఫారెస్ట్ అధికారులతో రైతులపై దాడులు చేపించడం దారుణం అని ఇప్పటికైనా ప్రభుత్వం పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతులందరికి పట్టా హక్కు కల్పించాలంన్నారు. రాజ్యాంగం ప్రకారం గిరిజన హక్కులను కాపాడేందుకు ఉన్న చట్టాల ప్రకారం పోడు వ్యవసాయం చేసుకునే హక్కు గిరిజనులకు వుందని అన్నారు గిరిజన ఎమ్మెల్యేలు ట్రైబల్ అడ్వైజర్ కమిటీ లో తీర్మానం చేసి పేదగిరిజనులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇప్పించేందుకు కృషి చేయాలని ఆయన డిమాండ్ చేసారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు,గిరిజనేతర పేదలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు తక్షణమే పట్టాలు ఇవ్వాలని డిమాండ్చేశారు కెంద్ర ప్రబుత్వం రైతు వ్యతిరేఖ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. మండల కార్యదర్సి గోపాలరావు కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కందగట్ల సురేందర్ పి.వై.యల్ జిల్లా నాయకులు రాయల సిద్దూ పాల్గొన్నారు.

## పలు ప్రాంతాలను పర్యటించిన మేయర్



బాలాపూర్, సెప్టెంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: నిన్న కురిసిన వర్షానికి నీటమునిగిన కాలనీలలోనీ ప్రాంతాలను పలువురు అధికారులతో కార్పొరేషన్ మేయర్ పాల్గొని పర్యవేక్షించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని పలు కాలనిలలో 9వ డివిజన్ లోని గ్రీన్ హొమ్స్ కాలనీ, 31 వ డివిజన్ లోని లక్ష్మీ నగర్ కాలనీ, 22 వ డివిజన్ లోని శివనారాయణపురం కాలనిలలో నిన్న కురిసిన వర్షానికి నీట మునిగిన ప్రాంతాల్లో పర్యటించి, కార్పొరేషన్ మేయర్ కాలనీవాసులు అందరికీ మనోధైర్యంతో భరోసా ఇచ్చారు. కాలనీలు పెరిగిపోవడం దానికి తోడు వర్షాలు ఎక్కువగా పడుతుండడంతో వరద నీరు కాలనిలలో ప్రవహిస్తోందిని అన్నారు. ఈ సమస్యను గుర్తించి త్వరలోనే శాశ్వత పరిష్కారం కోసం ఉన్నతాధికారులతో ఆలోచించి పరిష్కరిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ అశోక్ రెడ్డి, కార్పొరేటర్లు నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడ్, తోట శ్రీధర్ రెడ్డి, లిక్కి మమతా కృష్ణ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు జగన్మోహన్ రెడ్డి, ఏఈఈ రాంప్రసాద్ రెడ్డి, శానిటేషన్ ఇన్సిపెక్టర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## టి ఎస్ ఆర్ టి సి ని ప్రైవేటికరించొద్దు: టిఎస్ఆర్టిసి బహుజన్ వర్కర్స్ యూనియన్

హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి) :ఆర్టీసీని నాలుగు నెలల్లో లాభాలు రాకుంటే ప్రైవేట్ చేస్తామని అనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు .టి ఎస్ ఆర్ టి సి బహుజన్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు.ఈ సందర్భంగా జరిగిన ఒక కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఆర్టీసీలో 49 వేల మంది కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు ఆర్టీసీ బలోపేతమవుతుందని ఆశతో ఎదురుచూస్తున్న తరుణంలో ఇలా ప్రైవేటీ కరణ చేస్తామని అనడం సరైనది కాదన్నారు.ప్రభుత్వం నుంచి రావాల్సిన బస్ పాస్ ల రియంబర్స్మెంట్ ఇప్పటివరకు ఇవ్వలేదని, అదే మాదిరిగా రోడ్డు టాక్స్, డిజిల్ పై వ్యాట్, %=ఙ% కొంటున్న విడిభాగాలు టైర్ ట్యూబ్ లపై టాక్స్ తగ్గించాలని సమావేశంలో పేర్కొన్నారు.అలాగే బడ్జెట్ లో పెట్టినటువంటి 3000 కోట్లను వెంటనే రిలీజ్ చేసి ఆర్ టి సి ని త్వరితగతిన ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ ఆర్ టి సి బహుజన్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ , అధ్యక్షులు జె ఎస్ నారాయణ ,బి శ్రీనివాస్ గౌడ్ ,ఏసు ,బి బయన్న ,జీ సురేఖ బి స్వాతి తదితరులు పాల్గొన్నారు..

## జర్నలిస్టుల బస్పాస్ గడువు మూడు నెలలు పొడిగింపు

హైదరాబాద్ : జర్నలిస్టుల బస్పాస్ గడువును ఆర్టీసీ మరో మూడు నెలలు పొడగించింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ గడువును పొడగించిన విషయం తెలిసిందే. ఈ నెల 30తో గడువు ముగియనున్న నేపథ్యంలో డిసెంబర్ 31 వరకు ఆర్టీసీ పొడగించింది. ఈ మేరకు ఆర్టీసీ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. బస్పాస్ కౌంటర్లలో గడువు తీరిన పాస్ను అందించి, సర్వీస్ చార్జి చెల్లించి పాస్ను తీసుకోవాలని సూచించింది. కొత్త పాస్లు ఏడాది డిసెంబర్ 31 తేదీ వరకు చెల్లుబాటవుతాయని స్పష్టం చేసింది.

## సహకార బ్యాంకు 45 వసంతాలు



బాలాపూర్:సెప్టెంబర్28,ప్రజాపాలన (ప్రతినిది : ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్న వ్యవసాయ సహకార సంఘం సహకార బ్యాంక్ అని బడంగ్ పేట్ కార్పొరేషన్ మేయర్ పేర్కొన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ బండ్ల గూడ ఖల్సా వారి ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన 45 వ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... 45 వసంతాలుగా ప్రజలకు ఉత్తమ సేవలు అందజేస్తూ, గుర్తింపు పొందిన ఈ సహకార బ్యాంకు మరెన్నో వసంతాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ బ్యాంకు నుండి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎక్కువ శాతం ఇందులో ఖాతా దారులు కావడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, బ్యాంకు అధ్యక్షుడు సింగిరెడ్డి పెంటా రెడ్డి, కళ్లెం తిరుపతి రెడ్డి, కళ్లెం నిరంజన్ రెడ్డి, సీఈవో ఎర్ర జైహింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున్ నగర్ నాలలో చెత్త చెదారం తొలగింపు



మేడిపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : భారీగా కురుస్తున్న వర్షాలతో హెచ్ఎంటి నగర్ చెరువు కింద ఉన్న నాలా పొంగి చిల్కానగర్ డివిజన్లోని మల్లికార్జున నగర్లోకి వరద నీరు వచ్చి చేరింది. ఈ మేరకు కాలనీవాసులు సుందర్, ఉపేందర్ మరియు అశోక్ చారి స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కు వరద నీరు గురించి తెలియజేయగా వెంటనే స్పందించిన కార్పొరేటర్ ఉప్పల్ జిహెచ్ఎంసి ఈ ఈ నాగేందర్ తో మాట్లాడి నాలలో చెత్త ఇసుకను తొలగించడం జరిగింది.వెంటనే స్పందించినందుకు కార్పొరేటర్ కు కాలనీవాసులు ధన్యవాదాలు తెలియజేశారు.వర్షాలు అధికంగా పడుతున్నాయని జిహెచ్ఎంసి అధికారులు అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ నిఖిల్ రెడ్డి, టీఅర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, వీబీ నర్సింహ, డివిజన్ ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, సత్యనారాయణ రెడ్డి, బింగి శ్రీనివాస్, శ్రీకాంత్, శ్యామ్, బాలు కాలనీ వాసులు అశోక్ చారి, సుందర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డెంగీ,మలేరియా పై అవగాహన



మధిర ప్రజా పాలన ప్రతినిధి సెప్టెంబర్ 28 : దెందుకూరు పిహెచ్సి పరధిలో దెందుకూరు జిపి పరిధిలోని శ్రీ రామ్ నగర్ కాలనీలో ఇంటింటా దోమలు నివారణ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున పారా మెడికల్ సిబ్బంది చేపట్టినారు. ఈ సందర్బంగా పిహెచ్సి ఆరోగ్య పరివేక్షకుడు లంకా కొండయ్య మాట్లాడుతూ దోమలు పుట్టకుండా దోమలు కుట్ట కుండా చూసుకోవాలి అని, ప్రతి ఒక్కరు పరిసరాల పారిశుధ్యం పాటించాలి అని, వ్యక్తి గత పరి శుభ్రత పాటించాలి అని, త్రాగునీటి జాగ్రత్తలు ఆహార జాగ్రత్తలు పాటించండి అని, సీజనల్ వ్యాధులు పై అప్రమత్తంగా ఉండాలి అని, పలు విషయాలు ప్రజలకు తెలియ జేసినారు. అనంతరం ఇంటింటికి డెంగీ మలేరియా కరపత్రాలు పంపిణి చేసినారు.ఈ కార్యక్రమం లో హెచ్స్ సుబ్బలక్ష్మి హెచ్స్ కాంత లీలా హెచ్స్ కొండయ్య ఎఎన్ఎం రాజేశ్వరి ఎఎన్ఎం అరుణ జిపి సెక్రటరీ స్రవంతి మలేరియా వర్కర్ వేము వెంకయ్య ఆశ సత్య వతి జిపి గుమ్మస్తా దోర్నాల కృష్ణ పాల్గొన్నారు.

## భగత్ సింగ్ జయంతి వేడుకలు



నెల్లికుదురు సెప్టెంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: మహబూబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు నిర్వహించారు, ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 23 సంవత్సరాల వయసులో అతి చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించినటువంటి మహనీయులు భగత్ సింగ్ అని పలికారు దేశ స్వాతంత్రం కోసం తన చిన్న వయసులోనే పోరాటం కు దిగి దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రాణాలర్పించిన మహనీయుని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూలు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బిర్రు యాకయ్య వార్డు సభ్యులు యాకయ్య ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి...



బీర్పూర్, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): బీర్పూర్ మండల్లో గులాబ్ తుఫాన్ ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరి పర్వాహక ప్రాంతలైన బీర్పూర్ మండలంలోని రంగాసాగర్ మంగేల కమ్మునూర్ చిత్రవేణిగూడెం రేకులపల్లి చిన్నకోల్వాయి గ్రామాలలోని పంటపొలాలు నీట మునగడం జరిగిందని ఖరీఫ్ పంటలో ఇప్పటి వరకు మూడుసార్లు నీట మునిగిపోవడం పొట్ట దశలో ఉన్న పొలాలు తీవ్రంగా నష్టపోవడం కమ్మునూర్ లోని వైకుంఠ ధామం కూడ నీట మునగడం జరిగింది. కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవసిందిగా అధికారులను ప్రభుత్వాన్నీ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పాత పద్మరమేష్ వైస్ ఎంపీపీ బల్మూరి లక్ష్మణ్ రావు కమ్మునూర్ సర్పంచ్ బందెల మరియా రాజేశం మాజీ ఎంపీటీసీ బర్ల లక్ష్మీనారాయణ తోట శ్రీనివాస్ రైతులు ఉన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేదు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


## దసరా సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టాలి: టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్



మల్లాపూర్, సెప్టెంబర్ 28(ప్రజాపాలన ప్రతినిధి): గత ఆరున్నర సంవత్సరాలుగా బదిలీలు లేక పాఠశాలలో మరీ ముఖ్యంగా మారుమూల పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలు పేరుకు పోయాయని వెనువెంటనే బదిలీలు పదోన్నతులు చేపట్టాలని టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్ డిమాండ్ చేశారు. మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలోని పాఠశాలలో అధ్యాపకుల సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి కటకం రమేష్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న పోస్టులను పదోన్నతులతో భర్తీ చేయాలని కోరుతూ, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిన ఈ పరిస్థితుల్లో డి ఈ ఓ ఫుల్ లో ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు పాఠశాలలో కేటాయించి బదిలీలు పదోన్నతులు చేపడితే పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ఆస్కారం ఏర్పడుతుంది అని పేర్కొన్నారు . పాఠశాలలో స్కావెంజర్ పునర్నియామకం చేయాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, తుంగూరి సురేష్, జిల్లా బాధ్యులు జంగ గంగాధర్, కుంట భూమేశ్వర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుర్రం రాజు, నెరేళ్ల ప్రశాంత్, సాయికృష్ణ, టి.లింగన్న, ఉదయ్ కుమార్, విమల, జ్యోతి, రజిత పాల్గొన్నారు.

## పెండ్లిమడుగు రైతులకు సబ్సిడీ శనగ విత్తనాలు పంపిణీ: వికారాబాద్ ఎంపిపి కామిడి చంద్రకళ




వికారాబాద్ బ్యూరో 28 సెప్టెంబర్ ప్రజాపాలన : పెండ్లిమడుగు రైతులకు సబ్సిడీ శనగ విత్తనాలను పంపిణీ చేశామని వికారాబాద్ మండల ఎంపిపి కామిడి చంద్రకళ అన్నారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోని పెండ్లిమడుగు గ్రామ రైతులకు గ్రామ సర్పంచ్ కెరెల్లి బుచ్చిరెడ్డి, మండల వ్యవసాయాధికారి సీహెచ్. రమేష్, కొత్తగడి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి జి.అనిల్ కుమార్, కార్యదర్శి సంజీవ్ కుమార్ లతో సబ్సిడీ శనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేల స్వభావం విత్తే సమయం ఆధారంగా పంటలను వేసుకోవాలని సూచించారు. వేరుశనగ ఆముదం పొద్దుతిరుగుడు కంది పెసర మినుము జొన్న మొక్కజొన్న వులువలు వంటి పంటలను యాసంగి లో వేసుకోవచ్చని హితవు పలికారు. సెప్టెంబర్ మొదటి పక్షం నుండి నవంబర్ రెండవ పక్షం వరకు ఈ పంటలను సాగు చేసుకోవచ్చని స్పష్టం చేశారు.

## ప్రజా సంగ్రామ యాత్రలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్



సెప్టెంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పాల్గొనడం జరిగింది , కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం లోని బెజ్జంకి గ్రామం మీదుగా పాదయాత్ర కొనసాగింది, ఈ పాదయాత్రలో బండి సంజయ్ కు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వారి యొక్క సమస్యలను తెలియజేస్తూ వారి బాధలను చెబుతూ ఉన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మాకు ఇంతవరకు ఎప్పుడూ కూడా పంట నష్టం ఒక రూపాయి ఇవ్వలేదు .టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని చెప్పి బండి సంజయ్ అని రైతులు కోరినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, బీజేపీ కిసాన్ మోర్చారాష్ట్ర అధికార ప్రతినిధి ఎనుగుల వెంకట్ రెడ్డి ,బిజెపి కిసాన్ మోర్చారాష్ట్ర కార్యవర్గ సభ్యులు భీజం శ్రీనివాస్ రెడ్డి ,కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు భుక్య వెంకటేశ్వరరావు ,యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ వెంకట్ , మరియు బీజేపీ కిసాన్మోర్చా జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# పోడు సాగు దారుల పోరు గర్జన




అశ్వారావుపేట సెప్టెంబరు 28 ప్రజాపాలన ప్రతినిధి: అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి స్థానిక ఫంక్షన్ హాల్ లో అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో సిపిఐ, సిపిఎం, న్యూ డెమోక్రసీ, కాంగ్రెస్, టిడిపి, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఆదివాసి బిడ్డలకు అడవి తో తల్లిలాంటి అనుబంధం ఉందని ,అడవిలో పుట్టి చెట్లు, పుట్టలు నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నారని గత నూరేళ్లుగా వ్యవసాయం చేసుకుంటూంటే బంగారు తెలంగాణ సాధిస్తామని ప్రగల్బాలు చెప్పిన కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పేదలపై గిరిజనులపై దాడులు ప్రకటించారని, ప్రతి పేదవాడికి 3 ఎకరాల భూమి అని ఇచ్చిన హామీని తుంగలోతొక్కేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నేటివరకు కు పేదలు సాగు చేస్తున్నటువంటి సుమారు 5 లక్షల ఎకరాల్లో హరితహారం పేరుతో పంట భూములు లాక్కున్నారన్నారు. బిడ్డ కేసీఆర్ తెలంగాణా లో ఆదివాసీల జోలికి వస్తున్నావు నోరులేని ఆదివాసి బిడ్డలు ఎర్ర జెండా సాక్షిగా తిరుగుబాటు ఎగురవేస్తాం అక్టోబర్ 5 నుంచి అశ్వారావుపేట నుండి ఆదిలాబాద్ వరకు ప్రతి అంగుళం కూడా వదలకుండా పోడు దారులు రోడ్లపైకి వచ్చి ఉద్యమంఉవ్వెత్తున చేస్తున్నాము, కెసిఆర్ పతనం ఈ ఉద్యమం ద్వారా మొదలవుతుంది అన్నారు. ఆదివాసి బిడ్డల జోలికి వస్తే అల్లూరి సీతారామరాజు కొమరం భీమ్ భగత్ సింగ్ లాంటి ఉద్యమ స్ఫూర్తితో ఆత్మరక్షణకోసం సాంప్రదాయ బాణాలు విల్లంబులు చేత బట్టి భూములు పరిరక్షిస్తామని, చరిత్రలోనే ఎంతో మంది పాలకులు హిట్లర్ బ్రిటిష్ నైజాం పాలకులను పారద్రోలిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలదని కేసీఆర్ ని దుయ్యబట్టారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా, రాష్ట్ర సభ్యులు నరాటి ప్రసాద్, భాస్కరావు, రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పోతినేని సుదర్శన్, సిపిఎం జిల్లా కార్యదర్శి కనకారావు, కొక్కెరపుల్లయ్య , పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సున్నం నాగమణి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లియో క్లబ్ ఆఫ్ పైడిమడుగు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



కోరుట్ల, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) :లియో క్లబ్ ఆఫ్ పైడిమడుగు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల మరియు లియో క్లబ్ ఆఫ్ కోరుట్ల సహకారంతో బుదవారం రోజున పైడి మడుగు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు లియో క్లబ్ ఆఫ్ పైడిమడుగు సభ్యులు తెలిపారు.మంగళవారం రోజున గ్రామ పంచాయతీ అవరణం లో కరపత్రాలను ఆవిష్కరించారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు అనిర్వచనమని కొనియాడిన మున్సిపల్ చేర్ పర్సన్ డా. బోగ శ్రావణి



జగిత్యాల, సెప్టెంబర్, 28 (ప్రజాపాలన ప్రతినిధి):పట్టణ దేవిశ్రీ గార్డెన్ మున్సిపల్ కమిషనర్ జి.స్వరూప రాణి అధ్వర్యంలో కార్మికులకు ఏర్పటు చేసిన అవగాహన సమావేశంలో చేర్ పర్సన్ డా. బోగ శ్రావణి పాల్గొన్నారు. చెర్ పర్సన్ మాట్లాడుతూ ప్రస్తుత కరోన, వర్ష సీజనల్ కాలములో పారిశుధ్య కార్మికులు చాలా బాగా చేస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ పారిశుధ్య పనులను కార్మికులు కలిసి కట్టుగా 100 శాతం పూర్తి చేయాలని, పట్టణమునకు గుర్తింపు తీసుకురావాలని దిశ నిర్దేశం చేశారు. కార్మికులందరికి యూనిఫార్మము అందిస్తామని తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ కార్మికులు అందరూ కృషి చేస్తూ పట్టణ పారిశుధ్యమును మెరుగు పరచాలని, ఇంటి నుండే చెత్తను తడి మరియు పొడిగా వేరు చేసి మున్సిపల్ వాహానములను అందిచాలని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్మికులకు సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్థామని తెలిపారు. ప్రతి నెల ఉత్తమ కార్మికులని గుర్తించి సత్కరించడం జరుగునని తెలిపారు. ఈ సమావేశములో సానిటరి ఇన్స్పెక్టర్లు అశోక్, రాము జవాన్లు, కార్మికులు పాల్గొన్నారు.

## సనత్ నగర్ డివిజన్ తెరాస అధ్యక్షుడిగా కొలను బాల్ రెడ్డి



అమీర్ పేట్(ప్రజాపాలన ప్రతినిధి) :సనత్ నగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడి గా కొలను బాల్ రెడ్డి రెండోసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని నివాసంలో జరిగిన కార్యక్రమంలో బాల్ రెడ్డిని శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు పార్టీ మరింత పటిష్ట పరిచేందుకు కృషిచేస్తానని కొలను బాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొలను లక్ష్మిబాల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షుడు బాల్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. జనరల్ సెక్రటరీ ఫాజిల్, శేఖర్ లను, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాజేష్ ముదిరాజ్ ను నియమించారు. డివిజన్లో కొత్తగా ఏర్పడిన కమిటీ సభ్యులందరికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా బాల్ రెడ్డి, కార్పొరేటర్ ల సహకారంతో పార్టీ ప్రగతికి మరియు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని మంత్రి సూచించారు. రెండోసారి బాల్ రెడ్డిని నియమించడం పట్ల సనత్ నగర్ టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో మంత్రి నివాసం వద్ద సందడి వాతావరణం నెలకొంది. బాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో సురేష్ గౌడ్, భూపాల్ రెడ్డి, ఖలీల్ బేగ్, సరఫ్ సంతోష్, గోదాస్ కిరణ్, ఝాన్సీరాణి, పుష్పలత, జమీర్, రఫీక్, మరియు డివిజన్ బస్తీ నాయకులు పలువురు ఉన్నారు.

## వరద నీరు ఇళ్ళలోకి చేరడంతో తీవ్ర ఇబ్బందులు: మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్



వికారాబాద్ బ్యూరో 28 సెప్టెంబర్ ప్రజాపాలన : గులాబ్ తుఫాన్ ప్రభావంతో పలు వార్డులలోని ఇండ్లకు వరద నీరు చేరి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని15, 18, 19వ వార్డులను వార్డు కౌన్సిలర్లు చిట్యాల అనంత్ రెడ్డి, కొండేటి కృష్ణ, రాయికల్ నర్సిములు ఆధ్వర్యంలో సందర్శించి పరిశీలించారు. సోమవారం కురిసిన భారీ వర్షంతో ప్రజలు నిరాశ్రయులుగా మారారని విచారం వ్యక్తం చేశారు. ఎడతెరిపిలేని వర్షం కురవడంతో వరద నీరంతా ఇండ్లలోకి చేరి చిన్న తటాకాలను తలపిస్తున్నాయని స్థానిక కౌన్సిలర్లు చైర్ పర్సన్ దృష్టికి తెచ్చారు. లోతట్టు ప్రాంతంలో ఇండ్లు నిర్మించుకున్న వారంతా అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. ఇండ్లలోకి వరద నీరు రాకుండా గట్టి చర్యలు చేపడుతామని వార్డు ప్రజలకు భరోసా కల్పించారు. వరద నీటి ప్రవాహానికి లోతైన కాలువలను తవ్వించాల్సిన ఆవశ్యకత ఉందని గ్రహించారు. రానున్న మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురువనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించిన దృష్ట్యా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అత్యవసరం ఉంటే తప్ప మరో రెండు రోజులపాటు ఎవ్వరు బయటకు రాకూడదని స్పష్టం చేశారు.

## భారీగా పెరిగిన గోదావరి ప్రవాహం

### అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన



మల్లాపూర్, సెప్టెంబర్, 28( ప్రజాపాలన ప్రతినిధి ): మల్లాపూర్ మండలం వాల్గొండ గ్రామంలోని గోదావరి గత రెండు రోజులుగా భారీగా కురుస్తున్న వర్షంతో వరద ప్రవాహం వస్తుండటంతో మంగళవారం గోదావరిని మెట్ పల్లి సి.ఐ శ్రీను, తహశీల్దార్ రవీందర్, ఎస్సై రాజా నాయక్, పరిశీలించారు. తాసిల్దార్ మాట్లాడుతూ గోదావరి ప్రవాహం తగ్గేవరకు పరివాహక ప్రాంతలకు జాలర్లు ఎవరు చేపల వేటకు వెళ్లకూడదని, ప్రజలు గోదావరి వైపు వెళ్లకుండా గ్రామం మైక్ లో చెప్పించారు భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## బిసి కమీషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ ను ఘనంగా సన్మానం

### తెలంగాణ రాష్ట్ర తమ్మలి సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి



వికారాబాద్ బ్యూరో 28 సెప్టెంబర్ ప్రజాపాలన : తెలంగాణ రాష్ట్ర బిసి కమీషన్ సభ్యులు నూలి శుభప్రద్ పటేల్ ను ఘనంగా సన్మానించామని రాష్ట్ర తమ్మలి సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి అన్నారు. మున్సిపల్ పరిధిలోని ఆలంపల్లిలోని బిసి కమీషన్ సభ్యులు స్వగృహంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూలమాలాలంకృతం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర తమ్మలి సంఘం ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ..జిఓ నంబర్ 7లో తమ్మలి సామాజిక వర్గానికి చెందిన శూద్ర నాయి బ్రాహ్మణ్ అసంకల్పిత పదాలు రికార్డుల్లో నమోదయ్యాయని పేర్కొన్నారు. అసంకల్పిత పదారను రికార్డుల్లో నుండి తొలగించి తమ్మలి సామాజిక వర్గానికి న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర బిసి కమీషన్ సభ్యులు స్పందిస్తూ..జిఓ నంబర్ 7లో నమోదైన అసంకల్పిత పదాలను తొలగించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తమ్మలి సంఘం ఉపాధ్యక్షుడు విఠల్, వికారాబాద్ జిల్లా తమ్మలి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, తమ్మలి సంఘం సభ్యులు రాజేందర్, రమేష్, సత్యనారాయణ, సంగయ్య, వెంకటేశం, బిచ్చన్న, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పులుసు మామిడి వాగు వరద ఉధృతిలో గల్లైంతైన వ్యక్తి మృతి



వికారాబాద్ బ్యూరో 28 సెప్టెంబర్ ప్రజాపాలన : గులాబ్ తుఫాన్ ప్రభావం కారణంగా సోమవారం సాయంత్రం నుండి భారీ వర్షం కురిసింది. కుండపోత వర్షాలతో జిల్లా వికారాబాద్, తాండూరు, కొడంగల్, పరిగి నియోజకవర్గంలోని కుంటలు, చెరువులు నిండుకుండను తలపిస్తున్నాయి. ఎడతెరిపిలేని వర్షాల వలన వాగులు వంకలు ఉగ్ర రూపం దాల్చాయి. ఉప్పొంగి ప్రవహించే వాగులను దాటే ప్రయత్నంలో వరద ఉధృతిలో పడి కొట్టుకొనిపోయి మృత్యువాత పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు గులాబ్ తుఫాన్ వలన భారీ వర్షాలతో వాగులు ఉప్పొంగి ప్రవహించే ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తున్నారు. హెచ్చరికలను పట్టించుకోకుండా పెడచెవిన పెట్టి ద్విచక్ర వాహనదారులు వరద ఉధృతిలో పడి కొట్టుకొనిపోయి మృతి చెందుతున్నారు. తమ కుటుంబంలో విషాదానికి తావే కారణమవుతున్నారు. వరద ఉధృతిని అంచనా వేయలేక దాటే ప్రయత్నంలో మృత్యువాత పడుతున్నారు. అందుకు ఉదాహరణ వికారాబాద్ జిల్లాలో గల వికారాబాద్ మండల పరిధిలోని పులుసుమామిడి గ్రామానికి చెందిన వ్యక్తి పులుసుమామిడి గ్రామంలో 7వ వార్డు మెంబర్ ఇసాక్ పాష (28) వాగుదాటే క్రమంలో మృత్యువాత పడ్డాడు. భారీ వర్షంతో వికారాబాద్ మండల పరిధిలోని వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహించాయి. హైదరాబాద్ నుండి తన స్వంత గ్రామం పులుసుమామిడికి వచ్చేందుకు సోమవారం బైక్ పై బయలుదేరాడు. అప్పటికే భారీ వర్షాలు కురుస్తుండడంతో మండల పరిధిలోని వాగుల వద్ద పోలీసులు, రెవెన్యూ సిబ్బంది బందోబస్తులో ఉన్నారు. ఇసాక్ పాష పులుసుమామిడి వాగు వరకు చేరుకున్నాడు. పహారా కాస్తున్న పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పులుసుమామిడి వాగు దాటే ప్రయత్నం చేస్తున్న ఇసాక్ పాషను వాగు దాటొద్దని వారించారు. వారించినా వినకుండా వాగు దాటే ప్రయత్నంలో వరద ఉధృతిలో బైక్ తో పాటు తాను కొట్టుకొనిపోయాడు. అక్కడే పహారా కాస్తున్న వారు గాలించిన ప్రయత్నం శూన్యమయ్యింది. వరద ఉధృతిలో ఒక వ్యక్తి కొట్టుకొనిపోయాడన్న సమాచారాన్ని తెలుసుకున్న జిల్లా ఎస్పి ఎం.నారాయణ, డిఎస్పి సంజీవరావు సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. చీకటి ఎక్కువ అవడంతో గాలింపు చర్యలకు అంతరాయం ఏర్పడింది. మంగళవారం ఉదయం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు వేగవంతం చేయించారు. గాలింపు చర్యలలో భాగంగా నవాబ్ పేట్ మండల పరిధిలోని చించల్ పేట్, అత్తాపూర్ వాగు మధ్యలో ఇసాక్ పాష మృతదేహం లభించింది. పోలీసులు మృతదేహానికి పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి రక్త సంబంధీకులకు శవాన్ని అప్పగించారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రధాన మంత్రి గ్రామీణ రోడ్ల,వంతెనల నిర్వహణ పనులను పర్యవేక్షించిన రాష్ట్ర స్థాయి నాణ్యత పర్యవేక్షకులు ధశరథం



హైదరాబాదు 28 సెప్టెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: ప్రధాన మంత్రి గ్రామీణ రోడ్ల నిర్మాణం (పియంజిఎస్.వై) నిధుల నుండి మంజూరి చేయబడిన రోడ్డు మరియు వంతెన నిర్మాణ పనులను జాతీయ మరియు రాష్ట్ర స్థాయి నాణ్యత పర్యవేక్షణ అధికారులతో వివిధ స్థాయిల్లో పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా గతంలో పిఎంజిఎస్ వై గ్రాంటు క్రింద నిర్మాణం చేసిన రోడ్డు మరియు వంతెన నిర్మాణ పనులు ఐదు సంవత్సరాల వరకు కాంట్రాక్టర్లు (మెయింటెయిన్స్) నిర్వహణ చేయవలసి ఉంటుంది. ఇందులో భాగంగా మంగళవారం నాడు శ్రీ.ధశరథం రాష్ట్ర స్థాయి నాణ్యత పర్యవేక్షణ నిపుణులు నల్ల వాగు నుండి అంతర్గాం వెల్లే రోడ్డులో నల్లవాగు పైన పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా నిర్మించిన వంతెన (మెయింటెనెన్స్) నిర్వహణ పనులను పర్యవేక్షించారు. వీరివెంట పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజయ్య తాల్క, జి.మాధవ నాయుడు అసిస్టెంట్ ఇంజనీర్, పి.నర్సింహులు జెటిఒ, ఆఫీస్ సిబ్బంది, సంబంధిత కాంట్రాక్టరు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఆర్డీఓ రవి మేయర్లు కార్పొరేటర్లు



మేడిపల్లి, సెప్టెంబర్28 (ప్రజాపాలన ప్రతినిధి) బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తుఫాన్ కారణంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాలకు వరద నీరు లోతట్టు ప్రాంతాల్లో నిలిచి తీవ్ర ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడిన ప్రాంతాల్లో కీసర ఆర్డిఓ రవితో కలిసి మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, కార్పొరేటర్లు పర్యటించారు. ముందుగా అల్మాస్ కుంటను పర్యటించి పైప్ లైన్ ద్వారా నీటిని మళ్లించాలని ఆర్డిఓ సూచించారు.అనంతరం చెంగిచెర్ల పోచమ్మ కుంట,చింతల చెరువు ప్రాంతాల్లో పర్యటించారు. నీటమునిగిన ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,సింగిరెడ్డి పద్మారెడ్డి, పొగుల నర్సింహ రెడ్డి,పూలకండ్ల హేమలత జంగారెడ్డి, డీఈ కుర్మయ్య, ఆర్ఐ ఫనిందర్, ఇరిగేషన్ ఏఈ నీరజ, టీఆర్ఎస్ యువ నాయకులు కొత్త విక్రమ్ గౌడ్, కొత్త సాయి తేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూ 28 సెప్టెంబర్ ప్రజాపాలన :బంగాళఖాతంలో ఏర్పడిన గులాబ్ తుఫాన్ ప్రభావం కారణంగా సోమవారం నుండి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నిఖిల కోరారు. మంగళవారం ధారూర్ మండలంలోని దోర్నాల, మన్సాన్ పల్లి వాగులను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వాగులు, వంకలు, చెరువులు పొంగి పొర్లుతున్నందున ప్రజలను దగ్గరికి రాకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. రాత్రి పూట అధికారులు అందరు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని స్థానిక అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, ధారూర్ తహసీల్దార్ భీమయ్య ఎంపీడీఓ ఉమాదేవి, గ్రామ కార్యదర్శి శోభన తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విభాగం అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన మున్సిపల్ చైర్పర్సన్



జగిత్యాల, సెప్టెంబర్, 28 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ పురపాలక సంఘం కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులతో జరుగుతున్న ఆభివృద్ధి పనులపై మున్సిపల్ చైర్పర్సన్ డా.బోగ.శ్రావణి ప్రవీణ్ సమీక్ష నిర్వహించినారు. ఈ సంధర్బంగా పట్టణం లో జరుగుతున్న ఆభివృద్ధి పనుల గూర్చి ఆరాతీశారు, పనులలో జరుగుతున్న జోప్యం గూర్చి అధికారులపై మండిపడ్డారు. టెండర్లు అయి కుడా ఇంకా పనూలు ప్రారంబించని కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలన్నారు. పట్టణం లో నిర్మిస్తున్న ఆభివృద్ధి పనుల వల్ల విజువల్ ఇంపాక్ట్ కనబడేలా ఆభివృద్ధి పనులు నిర్వహించాలన్నారు. పట్టణ అభివృద్ధి, సుందరీకరణకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని పచ్చదనంతో పాటు వైకుంఠధామాల నిర్మాణం, టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్స్ లపై చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులతో పాటు నూతనంగా చేపట్టనున్న అంశాలపై సమీక్షించారు. దరూర్ క్యాంపు లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ట్రీ పార్కు పనులను వెంగవంతం చేయాలన్నారు ఆభివృద్ధి పనులలో ఎలాంటి అలసత్వం వహించరాదన్నారు. ఈ సమీక్ష లో డి.ఈ రాజేశ్వర్ రావు, ఏ.ఈ ఆయుబ్ ఖాన్, వర్క్ ఇన్స్పెక్టర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్ధండి, గోదావరి నాదిని పరిశీలించిన, తాసిల్దార్



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్,28( ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని, భారీగా కురుస్తున్న వర్షంతో వరద ప్రవాహం వస్తుండటంతో ఎర్ధండి గోదావరిని తహశీల్దార్ రమేష్, ఎస్సై రాజాప్రమీల, పరిశీలించారు, తాసిల్దార్ మాట్లాడుతూ గోదావరి ప్రవాహం తగ్గేవరకు పరివాహక ప్రాంతకు జాలర్లు ఎవరు చేపల వేటకు వెళ్లకూడదని ప్రజలు గోదావరి వైపు వెళ్లకుండా గ్రామం మైక్ లో చెప్పించారు భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ భూమేశ్, వీఆర్వో సంజీవ్ , కల్లెడ గంగాధర్ , వీఆర్ఏలు లు గ్రామ ప్రజలు ఉన్నారు.

# తుంగూర్ లో శివసాయి హాస్పిటల్ ప్రారంభం



బీరుపూర్, సెప్టెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ తుంగూర్ గ్రామంలో సోమవారం రోజున శివసాయి హాస్పిటల్ ను ప్రారంభించారు. జన్నారం మరియు బీరుపూర్ మండలాల గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే విందంగా హాస్పిటల్ ను ఏర్పాటు చేసినట్లు యాజమాన్య నిర్వహకులు మల్లేశం తెలిపారు. డా: స్రవంతి కుమారి 24 గంటల్ అందుబాటులో ఉంటారని గుండెజబ్బు థైరాయిడ్ డెంగ్యూ జ్వరం ఫిట్స్ విషం షుగర్ పాముకాటు తదితర ఎమర్జెన్సీ కేసులకు వైద్యం చేయబడునని డా: స్రవంతి కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మసర్తి రమేష్ జడ్పీటిసి పాత పద్మరమేష్ వైస్ ఎంపీపీ భలుమురి లక్ష్మణ్ రావు స్థానిక సర్పంచ్ గుడిసె శ్రీమతి జితేందర్ ఎంపీటీసీ ఆడెపు మల్లీశ్వరి ప్యాక్స్ చైర్మన్ ముప్పాల రాంచందర్ రావు వివిధ గ్రామాల సర్పంచులు గర్షకుర్తి శిల్ప నల్ల మహిపాల్ రెడ్డి రిక్కల ప్రభాకర్ ఏసుదాసు అజ్మీర ప్రభాకర్ పర్వతం రమేష్ బోడ స్వప్న చిక్రం సుగుణ ఎలగందుల లక్ష్మీ చుంచు శారద బందెల మరియా సిపతి రమేష్ రంగు లక్ష్మణ్ పొల్సాని నవీన్ తదితరులు హాజరయ్యారు.

## ధ్వంసమైన రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలి: జిల్లా కలెక్టర్



వలిగొండ ప్రజాపాలన ప్రతినిది వలిగొండ, రామన్నపేట గ్రామాల మధ్యన భారీ వర్షానికి ద్వ%శీ%సమైన బిటి రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.మంగళ వారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని,శ్మశాన వాటిక ను,టేకుల సోమారం,నేమిలకాల్వలో పల్లె ప్రగతి కార్యక్రమంలో చేపట్టిన పల్లెప్రకృతి వనాలను,హరితహారంలో నాటిన మొక్కలను పరిశీలించి మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని అధికారులకు సూచించారు.కమ్మగూడెం పరిధిలో రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాదారు.ఈ సందర్భంగా కూలీలు గత నాలుగు నెలలుగా రోజువారీ కూలీ డబ్బులు అందడం లేదని కలెక్టర్ కు విన్నవించగా వెంటనే వారు డిఆర్డీఓ పిడి ఉపేందర్ రెడ్డి ని కూలీలా సమస్యను పరిష్కరించాలని తెలిపారు.అనంతరం కమ్మగూడెం తుమ్మలగూడెం గ్రామాల మధ్యన ద్వ%శీ%సమైన రోడ్డును పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల సమస్యలు తీర్చాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీనుతి రమేష్ రాజు,ఆర్ అండ్ బి అధికారులు శంకరయ్య, రాజశేఖర్ రెడ్డి,తహశీల్దార్ నాగలక్ష్మి,మండల పంచాయతీ అధికారి కేదారీశ్వర్,సర్పంచులు బొల్లా లలితా శ్రీనివాస్, చేగురి భిక్షపతి,తీగల కిష్టయ్య,ఆర్ ఐ కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మేయర్ బుచ్చిరెడ్డి కార్పొరేటర్ నరసింహా



మేడిపల్లి, సెప్టెంబర్28 (ప్రజాపాలన ప్రతినిధి) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేయర్ సామల బుచ్చిరెడ్డి, కార్పొరేటర్ చీరాల నరసింహ సూచించారు. ఈ మేరకు 28వ డివిజన్లో వరద ముంపు ప్రాంతాలను స్థానిక కార్పొరేటర్ చీరాల నరసింహతో కలిసి మేయర్ సామల బుచ్చిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా భారీ వర్షాలతో పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేయర్, కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు. ఎవరికి ఏ ఇబ్బంది కలిగినా వెంటనే సంప్రదించాలని తేలియజేశారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ అధ్యక్షులు చిన్నిగళ్ళ సంతోష్, మహిళా అధ్యక్షురాలు భార్గవి, డివిజన్ ఉపాధ్యక్షులు చంటి శివ ఉప్పరి విజయ్ మైసగళ్ళ శ్రీకాంత్ చిన్నిగళ్ళ వినయ్ కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీ.టీ.డీ మెంబర్ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు కు ఘన సన్మానం



కోరుట్ల, సెప్టెంబర్ 28 (ప్రజాపాలన ప్రతినిధి):తిరుమల తిరుపతి దేవస్థానం (టి.టి.డి) పాలకమండలి సభ్యుడిగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సోమవారం నాడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా తిరుపతిలో తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన సోమిడి మహింద్రన్ హై కోర్ట్ అడ్వకేట్ (శ్రీ సాయి న్యూ లైఫ్ హాస్పిటల్) కోరుట్ల వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోమిడి విష్ణువర్ధన్ (టి.ఆర్.ఎస్.వై), తుమ్ నారాయణ, జంగిపల్లి మణిందర్, తదితరులు పాల్గొన్నారు.

# దసరా తరువాతే 'దృశ్యం 2



విక్టరీ వెంకటేష్ హీరోగా మలయాళ డైరెక్టర్ జీతు జోసెఫ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం "దృశ్యం 2". ఇది 'దృశ్యం' సినిమాకు సీక్వెల్.. ఈ ఏడాది ప్రారంభంలో ఓటీటీలో విడుదలైన మోహన్ లాల్ 'దృశ్యం 2' చిత్రానికి అధికారిక రీమేక్. ఇందులో వెంకీ భార్యగా సీనియర్ హీరోయిన్ మీనా నటిస్తోంది. శరవేగంగా షూటింగ్ జరుపుకున్న ఈ సినిమా ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. అయినప్పటికీ ఈ చిత్రాన్ని ఓటీటీలో రిలీజ్ చేస్తారా? లేదా థియేట్రికల్ రిలీజ్ కు వెళ్తారా? అనే దానిపై మేకర్స్ ఇంతవరకు క్లారిటీ ఇవ్వలేదు.యితే వెంకటేష్ నటించిన 'నారప్ప' బాటలోనే "దృశ్యం 2" చిత్రాన్ని కూడా డైరెక్ట్ ఓటీటీ విధానంలో విడుదల చేస్తారని చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు అదే నిజమని ఫిలిం సర్కిల్స్ లో టాక్ వినిపిస్తోంది. ముందుగా థియేట్రికల్ రిలీజ్ కే మొగ్గు చూపిన మేకర్స్.. ఫ్యాన్సీ ఆఫర్ రావడంతో ఓటీటీ విడుదలకు వెళ్తున్నట్లు చెప్పుకుంటున్నారు. 'నారప్ప' ను తీసుకున్న అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీయే.. ఈ సినిమా రైట్స్ దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది.దసరా కానుకగా 'దృశ్యం 2' చిత్రాన్ని అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ కి పెట్టే అవకాశం ఉందని గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ మూవీ మాతృక కూడా ఇదే ప్లాట్ ఫార్మ్ లో ప్రసారమైన సంగతి తెలిసిందే. అయితే తాజాగా వినిపిస్తున్న టాక్ ప్రకారం విజయ దశమి తరువాతే ఈ సినిమాని ఓటీటీలో విడుదల చేస్తారని తెలుస్తోంది. దీనిపై మేకర్స్ త్వరలోనే అధికారిక ప్రకటన ఇస్తారేమో చూడాలి.కాగా 'దృశ్యం 2' వెంకటేష్ కెరీర్ లో వస్తున్న 75వ సినిమా. 'దృశ్యం' ఎక్కడ ముగిసిందో అక్కడి నుంచే ఈ సినిమా మొదలవుతుంది. పోలీసులు తిరగదోడిన పాత కేసు వల్ల రాంబాబు ఫ్యామిలీ ఎలాంటి సమస్యలు ఎదుర్కోవలసి వచ్చింది?.. తమ తెలివితేటలతో ఎలా బయటపడ్డారు? అనే అంశాలతో థ్రిల్లింగ్ గా ఈ కథ చెప్పబోతున్నారు. ఈ చిత్రంలో ఎస్తర్ అనీల్ - కృతికా - సంపత్ నంది - పూర్ణ - నదియా - నరేష్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.సురేష్ ప్రొడక్షన్స్ - మాక్స్ మూవీస్ - రాజ్ కుమార్ థియేటర్స్ బ్యానర్స్ పై 'దృశ్యం 2' రూపొందుతోంది. డి.సురేష్ బాబు - ఆంటోనీ పెరుంబవూర్ - రాజ్ కుమార్ సేతుపతి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. అనూప్ రూబెన్స్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. సతీష్ కురూప్ సినిమాటోగ్రఫీ అందించగా.. మార్తాండ్ కె.వెంకటేష్ ఎడిటింగ్ వర్క్ చేశారు.

## 5 మిలియన్ వ్యూస్ తో ట్రెండ్ అవుతోన్న "కొండ పొలం" ట్రైలర్




వైష్ణవ్ తేజ్ హీరోగా, రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్ గా క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం లో తెరకెక్కుతున్న తాజా చిత్రం కొండ పొలం. ఈ చిత్రం కి సంబంధించిన ప్రచార చిత్రాలు, వీడియోలు ఇప్పటికే ప్రేక్షకులని, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. తాజాగా ఈ చిత్రం నుండి ట్రైలర్ ను విడుదల చేయడం జరిగింది. ఈ చిత్రం ట్రైలర్ ఇప్పటి వరకూ 5 మిలియన్ వ్యూస్ ను సొంతం చేసుకొని టాప్ ప్లేస్ లో ట్రెండ్ అవుతోంది.ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని వై. రాజీవ్ రెడ్డి, జే. సాయి బాబు లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ 8 వ తేదీన విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది. దసరా పండుగ సందర్భంగా ఈ చిత్రం విడుదల అవుతుండటం తో ప్రేక్షకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సాయి చంద్, కోట శ్రీనివాస్ రావు, నాజర్, అన్నపూర్ణ, హేమ, ఆంతోని, రవి ప్రకాష్, మహేష్ విట్ట, రచ్చ రవి, ఆనంద్ విహారి లు ఈ చిత్రం లో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# ఆనంద్ దేవరకొండ 'పుష్పక విమానం' విడుదల తేదీ ఖరారు..!




సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ తమ్ముడు యువ హీరో ఆనంద్ దేవరకొండ నటించిన కొత్త చిత్రం "పుష్పక విమానం". 'దొరసాని' 'మిడిల్ క్లాస్ మెలోడీస్' వంటి చిత్రాల తర్వాత ఆనంద్ నుంచి వస్తున్న సినిమా ఇది. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని విడుదలకు సిద్ధం చేస్తున్నారు. నవంబర్ 12న ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది."పుష్పక విమానం" చిత్రాన్ని నూతన దర్శకుడు దామోదర తెరకెక్కించారు. విజయ్ దేవరకొండ సమర్పిస్తున్న ఈ మూవీని 'కింగ్ అఫ్ ది హిల్' ప్రొడక్షన్ మరియు టాంగా ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మించాయి. గోవర్ధన్ రావు దేవరకొండ - విజయ్ దషి - ప్రదీప్ ఎర్రబెల్లి దీనికి నిర్మాతలు. పాండమిక్ వల్ల రిలీజ్ కోసం వేచి చూసిన మేకర్స్.. ఇప్పుడు నవంబర్ 12 అనేది విడుదలకు సరైన డేట్ అని ఫిక్స్ అయ్యారు.రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ సందర్భంగా డైరెక్టర్ దామోదర మాట్లాడుతూ..."పుష్పక విమానం" ఒక కాన్సెప్ట్ బేస్డ్ మూవీ. ఇందులో ఆనంద్ ఒక గవర్నమెంట్ స్కూల్ టీచర్ గా కనిపిస్తారు. ఈ కథ ప్రధానంగా మధ్యతరగతి కుటుంబాలలో వుండే డ్రామాని గుర్తుచేస్తూ.. పెళ్లి చుట్టూ వుండే పరిస్థితులని చూపెడుతుంది. ఇది ఫ్యామిలీ అంతా చూడదగ్గ కామెడీ చిత్రం. నవంబర్ 12న థియేటర్లలో కలుసుకుందాం" అని అన్నారు."పుష్పక విమానం" చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు - 'కళ్యాణం కమనీయం' పాట మంచి స్పందన తెచ్చుకున్నాయి. రామ్ మిరియాల - సిద్దార్థ్ సదాశివుని - అమిత్ దాసాని ఈ చిత్రానికి సంగీతం సమకూర్చారు. మార్క్ కె.రాబిన్ నేపధ్య సంగీతం సమకూరుస్తున్నారు. హెస్టిన్ జోస్ జోసెఫ్ సినిమాటోగ్రఫీ అందించగా.. నీల్ సెబాస్టియన్ ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేశారు. రవితేజ గిరిజాల ఎడిటర్. గీత్ సైని - శాన్వి మేఘన హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రంలో సునీల్ - నరేష్ - హర్షవర్ధన్ - అజయ్ - సుదర్శన్ తదితరులు ఇతర పాత్రలు పోషించారు.

# బాలీవుడ్ స్టార్ నుండి మన స్టార్ కు ది బెస్ట్ కాంప్లిమెంట్



నాని హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో వచ్చిన జెర్సీ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న జెర్సీ సినిమా జాతీయ అవార్డును సైతం దక్కించుకుంది. జెర్సీ సినిమాలో నాని నటన అద్బుతం అంటూ ఎంతో మంది ప్రముఖులు కూడా ప్రశంసించారు. తెలుగు జెర్సీని హిందీలో షాహిద్ కపూర్ రీమేక్ చేస్తున్న విషయం తెల్సిందే. షూటింగ్ ముగించుకున్న హిందీ జెర్సీని డిసెంబర్ 31వ తారీకు విడుదల చేయబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటించారు. హిందీ జెర్సీ విడుదల తేదీ విషయంలో స్పష్టత వచ్చిన నేపథ్యంలో బాలీవుడ్ ప్రేక్షకులు చాలా ఆసక్తిగా సినిమా కోసం వెయిట్ చేస్తున్నామని చెబుతున్నారు. క్రీడా నేపథ్యంలో వస్తున్న సినిమా అనగానే బాలీవుడ్ ప్రేక్షకులు ఎక్కువ ఆసక్తిని చూపిస్తారు. కనుక ఖచ్చితంగా జెర్సీ సినిమా అక్కడ మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది. ఆ సినిమా ప్రమోషన్ తో పాటు అభిమానులతో చిట్ చాట్ చేసేందుకు గాను షాహిద్ కపూర్ సోషల్ మీడియా ద్వారా ముందుకు వచ్చారు. పలువురు పలు ప్రశ్నలు అడగ్గా శివ కృష్ణ అనే వ్యక్తి నాని గురించి ఒక్క పదంలో ఏమైనా చెప్పండి అని అడిగాడు. అందుకు షాహిద్ కపూర్ తనకు నానిపై ఉన్న అభిమానంను చాటుకున్నాడు. జెర్సీలో నాని అద్బుతమైన ప్రతిభ కనబర్చాడు. అతడి నటనతో నన్ను ఏడ్చేలా చేశాడు. అతడి నటన చూసిన తర్వాత నాకు సినిమా ను రీమేక్ చేయాలనే కోరిక కలిగింది అంటూ సమాధానం ఇచ్చాడు. జెర్సీ సినిమాలో నాని నటించిన తీరును మ్యాచ్ చేసినందుకు తీవ్రంగా ప్రయత్నించినట్లుగా గతంలో కూడా చెప్పుకొచ్చాడు. నాని సినిమాల విషయానికి వస్తే కరోనా తర్వాత 'వి' మరియు 'టక్ జగదీష్' సినిమాలను ఓటీటీ ద్వారా తీసుకు వచ్చిన నాని త్వరలో శ్యామ్ సింగరాయ్ మరియు అంటే సుందరానికి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ రెండు సినిమాల నానికి మంచి సక్సెస్ లను తెచ్చి పెడతాయనే నమ్మకంతో ఇండస్ట్రీ వర్గాల వారు ఉన్నారు. గత రెండు సినిమాలు ఓటీటీలో విడుదల అవ్వగా ఇకపై అన్ని కూడా థియేటర్ రిలీజ్ కాబోతున్నట్లుగా నాని ఇప్పటికే ప్రకటించారు.

# గోవా లో పూరి జగన్నాథ్ పుట్టిన రోజు వేడుకలు!



డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ పుట్టిన రోజు వేడుకలు గోవా లో జరిగాయి. ఆత్మీయుల మధ్యన పూరి జగన్నాథ్ తన పుట్టిన రోజు సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఈ మేరకు పూరి జగన్నాథ్ కేక్ కట్ చేస్తూ ఉన్న విడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ వీడియో లో చార్మి కౌర్ సైతం బర్త్ డే విషెస్ తెలుపుతూ ఉన్నారు. పూరి జగన్నాథ్ ప్రస్తుతం విజయ్ దేవరకొండ హీరో గా ఒక సినిమా చేస్తున్నారు. పాన్ ఇండియా మూవీ గా ఈ చిత్రాన్ని ఐదు బాషల్లో తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని ధర్మ ప్రొడక్షన్స్ మరియు పూరి కనెక్ట్స్ పై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం లో ప్రముఖ లెజెండరి బాక్సర్ మైక్ టైసన్ నటించనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిందే. పూరి జగన్నాథ్ మొదటి సారి గా పాన్ ఇండియా సినిమా ను చేస్తుండటం తో సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# ప్లే బాయ్ కాని మంచి బాయ్



సినిమా బ్యాక్ గ్రౌండ్ ఫ్యామిలీ ఉంటే ఇండస్ట్రీలో అడుగు పెట్టడం చాలా సులభం. ఇండస్ట్రీ సూపర్ స్టార్ వారసులు అయితే ఎంట్రీ ఇవ్వకుండానే స్టార్స్ గా గుర్తింపు వస్తుంది. అలాంటి స్టార్ డమ్ రణబీర్ కపూర్ కు దక్కింది. ముత్తాత పృథ్వీరాజ్ కపూర్.. తాత రాజ్ కపూర్.. తండ్రి రిషి కపూర్ లు బాలీవుడ్ ను ఏలేసిన స్టార్స్.. అమ్మ నీతూ సింగ్ కూడా బాలీవుడ్ లో వెలుగు వెలిగిన తార. అంత మంది తారల నుండి వచ్చిన రణబీర్ కపూర్ సావరియా సినిమా తో బాలీవుడ్ లో అడుగు పెట్టాడు. సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో వచ్చిన సావరియా సినిమాతో పరిచయం అయిన రణబీర్ కపూర్ ఆ తర్వాత వెను దిరిగి చూసుకోకుండా మంచి సక్సెస్ లు దక్కించుకున్నాడు.మొదటి సినిమా వరకే తాతల తల్లిదండ్రుల పేరును ఉపయోగించుకున్న రణబీర్ కపూర్ ఆ తర్వాత తన ట్యాలెంట్ తో స్టార్ డమ్ ను నిలుపుకున్నాడు. బాలీవుడ్ లో ఆయన చేసిన సినిమాలు చాలా వరకు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకున్నాడు. అందుకే ఆయన స్టార్ గా వెలుగు వెలిగి పోతున్నాడు. అయితే హీరోగా మంచి పేరు దక్కించుకున్న రణబీర్ కపూర్ వ్యక్తిగత జీవితంలో మాత్రం విలన్ గా గుర్తింపు దక్కించుకున్నాడు. ఈయన ప్లే బాయ్ అని.. తనతో నటించిన ప్రతి హీరోయిన్ ను తన బుట్టలో వేసుకునేందుకు ప్రయత్నించేవాడని.. ఈయన ప్రేమ కథల లెక్కలు తేలాలంటే చాలా సమయం పడుతుంది అనేది బాలీవుడ్ మీడియా టాక్.బాలీవుడ్ మీడియా రణబీర్ కపూర్ ప్రేమ కథలను కుప్పలు తెప్పలుగా ప్రసారం చేయడం జరిగింది. తన కంటే పెద్ద వయసు వారితో కూడా ప్రేమాయణం సాగించి వారితో రొమాన్స్ చేసిన ఘనత ఈ కపూర్ వారసుడికి మాత్రమే దక్కుతుంది. దీపికా పదుకునే.. కత్రీనా కైఫ్ తో పాటు మరి కొందరు ముద్దుగుమ్మలు కూడా ఈయన ప్రేమలో మునిగి తేలిన వారే. ప్రేమ కథలను ఎంత ఈజీగా మొదలు పెడతాడో అంతే ఈజీగా ఈయన తన ప్రేమకు బ్రేకప్ చెప్తాడు అనేది టాక్. ప్రస్తుతం ఈయన ఆలియా భట్ తో ప్రేమలో ఉన్నాడు. వీరిద్దరి ప్రేమ కథ షురూ అయ్యి కాస్త ఎక్కువ రోజులో అయ్యింది. కనుక ఈసారి ఆలియా భట్ ను పెళ్లి చేసుకుంటాడేమో అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో వీరి జోడీకి అనూహ్య స్పందన వస్తుంది. సినిమాలో హీరోగా పేరు దక్కించుకున్న రణబీర్ కపూర్ రియల్ లైఫ్ లో హీరోయిన్స్ విషయంలో ప్లే బాయ్ గా పేరు దక్కించుకున్నాడు. అయితే ఆ విషయంలో లవ్ బాయ్ అయినా ప్లేబాయ్ అయినా కావచ్చు. కాని ఇతర విషయాల్లో మాత్రం ఆయన చాలా సున్నిత మనష్కుడు.. అందరిని చాలా గౌరవించే వ్యక్తి అంటూ బాలీవుడ్ లో టాక్ ఉంది. నిలకడ లేని కారణంగా అన్ని లవ్ స్టోరీలు ఉన్నాయి. కాని అతడి తప్పు ఏమీ లేదు అనేది కొందరి మాట. హీరోగా మంచి పాత్రలు చేసినట్లుగానే నిజ జీవితంలో కూడా రణబీర్ కపూర్ ఎన్నో మంచి పనులు చేశాడు అనేది ఆయన సన్నిహితుల మాట. నేడు ఆయన పుట్టిన రోజు. ఈ సందర్భంగా ఇండస్ట్రీ వర్గాల వారు మరియు అభిమానులు నెటిజన్స్ అందరు కూడా రణబీర్ కపూర్ ను పుట్టిన రోజు శుభాకాంక్షలతో ముంచెత్తుతున్నారు.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989